

RNI NO:TELTEL/ 2023/89546

సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 460 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 10 ఆగస్టు 2025 | వెల : 4/-

# రేవంత్ కొత్త రాజకీయం



### శత్రువును ఓడించడం అంటే చంపడం కాదు.. గెలవడం.. చాలామందికి ఇది అర్థం కాదు గాని..

### " కెసిఆర్ ను చర్లపల్లి జైలుకు పంపించడం ఎందుకు.. ఆయనకు ఫామ్ హౌస్‌లో ఉండడమే పెద్ద శిక్ష

### నన్ను ఓ చిన్న స్థాయి లీడర్ అని అనుకున్నాడు.



హైదరాబాద్

జల్సా సినిమాలో డైలాగ్ ఉంటుంది గుర్తుందా.. శత్రువును ఓడించడం అంటే చంపడం కాదు.. గెలవడం.. చాలామందికి ఇది అర్థం కాదు గాని.. దీనిని అర్థమయ్యేలా నిరూపించి చూపిస్తున్నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్. " కెసిఆర్ ను చర్లపల్లి జైలుకు పంపించడం ఎందుకు.. ఆయనకు ఫామ్ హౌస్ లో ఉండడమే పెద్ద శిక్ష. నన్ను ఓ చిన్న స్థాయి లీడర్ అని అనుకున్నాడు. తొక్కి తొక్కి అధపాతాళానికి పంపించానని అనుకున్నాడు. చివరికి నా చేతిలోనే ఆయన ఓడిపోయాడు. ఇంతకు మించిన శిక్ష ఇంకేం ఉంటుందని" రేవంత్ ఇటీవల వ్యాఖ్యానించడం విశేషం. తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడిన మాటల ద్వారా కేసిఆర్ ను జైలుకు పంపించే ఉద్దేశం లేదని తెలుస్తోంది. అలాంటి ఉద్దేశం లేని పక్షంలో కమిషన్లను ఎందుకు ఏర్పాటు చేశారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.గొర్రెల పథకం, కాళేశ్వరం, గత ప్రభుత్వం చేపట్టిన వివిధ పనులపై రేవంత్ కమిషన్లను ఏర్పాటు చేశారు. విచారణ అధికారులు ఇప్పటికే కాళేశ్వరం, గొర్రెల కుంభకోణం లో తుది నివేదికలు ఇచ్చారు. ఇందులో అప్పటి పశు సంవర్ధక శాఖ మంత్రి ఓ ఎస్ డి గా పనిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాళేశ్వరం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన మురళీధర్, హరి రామ్ నాయక్ ఏసీబీ అదుపులో ఉన్నారు.. ఇంకా ఈ కేసులో మరిన్ని తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని సాక్షాత్తు గులాబీ అధిపతి అన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇంత మందిని అరెస్టు చేస్తున్నప్పటికీ కెసిఆర్ జోలికి తెలంగాణ ముఖ్యమంత్రి వెళ్లకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. "ప్రత్యర్థి కుంగి కృశించి.. నన్ను వదిలేయ్.. ఈ ఓటమిని నేను - మిగతా3లో




## ఈసీ కీలక నిర్ణయం.. ఆ పార్టీలకు ఝలక్

- దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్ధీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్
- ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం
- రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం

# బీజేపీ-కాంగ్రెస్ రెండు ఒకటే



- 'అందుకే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు'
- కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది
- ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తా
- ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుంది
- అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్
- క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు
- "ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంస్థగా మారింది


హైదరాబాద్

ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు. "కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. - మిగతా3లో



## ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం

- తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు
- ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదు
- రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారు
- ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



## భారత రక్షణ రంగ ఉత్పత్తులు@ రూ.1.51 లక్షల కోట్లు

- గతేడాదితో పోలిస్తే 18శాతం వృద్ధి కనిపించగా.. ఐదేళ్లలోనే 90శాతం వృద్ధి నమోదైంది
- 2019-20లో రూ.79వేల కోట్లు విలువైన ఉత్పత్తులు నమోదు కాగా ఇప్పుడది 90శాతం పెరిగింది"



## తెలంగాణలో రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు ఎన్టీపీసీ సిద్ధం

హైదరాబాద్

తెలంగాణలో రూ.80వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించింది. సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఎన్టీపీసీ సుముఖత తెలిపింది.

## విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదు?

- మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష.. మా దోపిడీకి మీరు రక్ష
- ఇదీ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల తీరు.?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది
- కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు
- ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా?



# భారత స్వయంసమృద్ధిలో యోగా కీలక పాత్ర



**ముంబై :** స్వామి రాందేవ్ దార్శనికత లక్షలాది మందికి యోగాను అందించింది. రైతులకు సాధికారత కల్పించింది. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించింది. స్వావలంబనను పెంచింది. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, సాంస్కృతికంగా గొప్ప , ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశంగా తీర్చిదిద్దింది. బాబా రామ్‌దేవ్ ప్రతి ఇంటికి యోగాను తీసుకువచ్చారని, కంపెనీ ద్వారా రైతులకు సాధికారత కల్పించారని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించారని పతంజలి ఆయుర్వేదం పేర్కొంది. భారతదేశాన్ని సాంస్కృతికంగా సంపన్నం చేయడంలో ఆయన సహకారం గణనీయంగా ఉందియోగా గురువుగా ప్రసిద్ధి చెందిన స్వామి రామ్‌దేవ్ భారతదేశాన్ని ఆరోగ్యంగా, స్వావలంబనగా మార్చడానికి ఒక ప్రత్యేకమైన దార్శనికతను అందించారని పతంజలి సంస్థ తెలిపింది. బాబా రామ్‌దేవ్ నాయకత్వంలో, పతంజలి ఆయుర్వేదం యోగా, ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడమే కాకుండా భారతదేశ ప్రాచీన సంప్రదాయాలను ఆధునిక అవసరాలతో అనుసంధానించింది. వాటికి కొత్త దిశను ఇచ్చిందని పతంజలి తెలిపిది. ఆరోగ్యకరమైన శరీరం, స్వావలంబన ఆర్థిక వ్యవస్థ ఏ దేశ పురోగతికైనా పునాది అని స్వామి రామ్‌దేవ్ విశ్వసిస్తున్నారు."స్వామి రాందేవ్ , ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, దేశం ఆరోగ్యం, స్వావలంబనలో ఒక విప్లవాన్ని చూస్తోంది" అని పతంజలి ఆయుర్వేద పేర్కొంది. ఈ సంస్థ యోగాను ప్రతి ఇంటికి తీసుకెళ్లింది, లక్షలాది మంది క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా వారి శారీరక , మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేలా చేసింది. ఒత్తిడి, మధుమేహం , గుండె జబ్బులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడే కపాల్‌భతి , అనులోమ-విలోమ వంటి ప్రాణాయామం, ఆసనాలను స్వామి రాందేవ్ ప్రాచుర్యంలోకి తెచ్చారు. అదనంగా, మూలికా మందులు, సౌందర్య సాధనాలు ,ఆహార పదార్థాలతో సహా పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు ప్రజలకు సహజ , శీయ ప్రత్యామ్నాయాలను అందిస్తున్నాయి.""స్వామి రామ్‌దేవ్ స్వప్నం కేవలం ఆరోగ్యానికే పరిమితం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి పతంజలి 'ఫామ్ టు ఫార్మసీ' నమూనాను స్వీకరించింది. దీని కింద ఔషధ మూలికలను రైతుల నుండి నేరుగా సేకరిస్తారు. ఇది రైతుల ఆదాయాలను పెంచడమే కాకుండా సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించింది. పతంజలి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకుకూడా మద్దతు ఇచ్చింది, చిన్న వ్యాపారాలు పెద్ద మార్కెట్లను పొందే అవకాశాన్ని కల్పించింది." స్వామి రామ్‌దేవ్ దార్శనికత భారతదేశాన్ని ఆయుర్వేదంలో ప్రపంచ నాయకుడిగా మార్చడం కూడా. పతంజలి తన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో అందుబాటులో ఉంచడానికి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆచార్య బాలకృష్ణ 330 కి పైగా పరిశోధనా పత్రాలు, 200 కి పైగా పుస్తకాలు ఆయుర్వేదానికి శాస్త్రీయ పునాదిని అందించాయి" అని పతంజలి ప్రకటించింది. "స్వామి రామ్‌దేవ్ సామాజిక వ్యవస్థాపకత , గ్రామీణాభివృద్ధి చొరవలు ఆయనను లక్షలాది మందికి ప్రియమైన వ్యక్తిగా చేశాయి. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, స్వావలంబన , సాంస్కృతికంగా సంపన్న దేశంగా మార్చడంలో స్వామి రామ్‌దేవ్ సహకారం గణనీయమైనది. ఆయన ప్రయత్నాలు ప్రజల జీవితాలను మెరుగుపరచడమే కాకుండా స్వదేశీ ఉత్పత్తులు , సహజ నివారణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశం ప్రపంచ గుర్తింపును కూడా బలోపేతం చేశాయి" అని పతంజలి పేర్కొంది.

# విమానాలు ఎందుకు రద్దవుతున్నాయి




**న్యూయార్క్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలను విధించే పనిలో ఉండగా.. మరోవైపు ఆ దేశంలో ప్రయాణ సాధనాల్లో అంతరాలు ఏర్పడుతున్నాయి. తాజాగా అమెరికా లోని కొన్ని విమాన సర్వీసులు ఆలస్యంగా సాగగా.. మరికొన్ని విమానాలు పూర్తిగా రద్దయ్యాయి. ప్రపంచంలోని పని దేశాలతో సంబంధాలు ఉన్న అమెరికాలో ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం వల్ల చాలా దేశాలకు సమస్యలు ఏర్పడ్డాయి. ఎందుకంటే ఈ విమాన సర్వీసుల ద్వారా కేవలం ప్యాసింజర్స్ మాత్రమే కాకుండా కొన్ని వస్తువుల రవాణా కూడా నిలిచిపోయింది. 800 విమానాలు రద్దు అయినట్లు తెలుస్తోంది. హ్యూస్టన్ లోని టెర్మినల్ మొత్తం ప్రయాణికులతో నిండిపోయిం ది. ట్రాక్ లపై ఎక్కడికక్కడే విమానాలు నిలిచిపోయాయి. అయితే విమానాలు రద్దు కావడానికి సాంకేతిక సమస్యలే కారణమని యునైటెడ్ ఎయిర్లైన్స్ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు జరిగిన సాంకేతిక సమస్యలను పరిష్కరించే పనిలో ఉన్నట్లు ఆ సంస్థ అధికారికంగా తెలిపింది.విమానాలు రద్దు కావడంతో ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేటర్ కూడా స్పందించింది. విమానాల రద్దుకు సాంకేతిక సమస్య అని యునైటెడ్ సంస్థ పేర్కొన్నట్లు.. ఎఫ్ ఏ ఏ పేర్కొంది. అయితే ఒక్కచోట ఈ సమస్య ఉండడంతో దేశవ్యాప్తంగా విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఆదేశించామని తెలిపింది. మొత్తంగా 826 విమాన సర్వీసుల్లో అంతరాయం కలగగా.. 23 విమానాలు పూర్తిగా రద్దు అయినట్లు అమెరికా మీడియా పేర్కొంది. విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ విమానాలు తిరిగి కొనసాగించడానికి సమయం పడుతుందని తెలపడంతో ప్రయాణికులు టెర్మినల్స్ లో నిరీక్షిస్తున్నారు.అయితే చికాగోలోని ఎయిర్లైన్స్ విమాన సంస్థలు ఒక ప్రకటనలు విడుదల చేశాయి. ప్రయాణికుల సౌకర్యార్థం కోసమే విమానాలను రద్దు చేశామని చెప్పారు. సాంకేతిక సమస్యల వల్ల 35% విమానాలు ఆలస్యంగా నడుస్తాయని.. ఆరు శాతం విమానాలు పూర్తిగా రద్దు చేశామని తెలిపారు. ప్రయాణికుల భద్రతా కోసమే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని వారు పేర్కొన్నారు. మరో ఎయిర్లైన్స్ సంస్థ స్పందిస్తూ ప్రయాణికులకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు చెబుతూనే.. మంచి కోసమే విమానాల సర్వీసులు రద్దు చేశామని తెలిపింది. కవైపు భారత్, అమెరికాల మధ్య సుంకాల విషయంలో చర్యలు కొనసాగుతున్న వేళ ఒక్కసారిగా ఇలా విమానాలు రద్దు కావడంపై ప్రయాణికులతో పాటు అమెరికాలో ఉండే భారతీయులు ఆందోళన చెందుతున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ చేసుకుంటున్న తరుణంలో ఇప్పటివరకు భారత్ పై ఉన్న 25% నుంచి 50% వరకు సుంకాలు పెంచినట్లు ట్రంపు తెలిపారు. అయితే ఇదే సమయంలో విమాన సర్వీసులు రద్దు కావడంపై తీవ్ర చర్చ సాగుతోంది.


# పాక్‌కు చెందిన 5 యుద్ధ విమానాలు కూల్చేశాం

## ఆపరేషన్ సిందూర్‌పై ఐఏఎఫ్ చీఫ్



**బెంగళూరు:** పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు భారత్ గట్టి దెబ్బకొట్టింది. మన సైన్యం జరిపిన మెరుపుదాడులతో శత్రు సేనల స్థావరాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ ఆపరేషన్‌పై తాజాగా వాయు సేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. 'సిందూర్ సమయంలో పాక్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను మన సైన్యం కూల్చేసినట్లు తెలిపారు. దాయాది వాయుసేన సామర్థ్యానికి జరిగిన నష్టంపై భారత్ ప్రకటన చేయడం ఇదే తొలిసారి. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధిం చిన వివరాలను పంచుకున్నారు. "పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాం. అది చాలా హై-టెక్ యుద్ధం. కేవలం 80-90 గంటల్లోనే మా లక్ష్యాల్లో చాలావరకు సాధించాం. యుద్ధం ఇలాగే కొనసాగితే.. భారీ మూల్యం తప్పదని వారికి (పాక్) అర్థమైంది. అందుకే కాళ్ల బేరానికి వచ్చారు. చర్చలు జరుపుదామని సందేశమిచ్చారు. మేం దానికి అంగీకరించాం" అని ఏపీ సింగ్ తెలిపారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చెందిన కనీసం ఐదు యుద్ధ విమానాలను కూల్చేశాం. మరో పెద్ద విమానాన్ని కూడా ధ్వంసం చేశాం. మన సైన్యం దాడి చేసిన పాక్ ప్రధాన ఎయిర్‌ఫీల్డ్‌లలో షహబాజ్ జకోబాబాద్ స్థావరం ఒకటి. అక్కడ ఎఫ్-16 హ్యాంగర్ ఉంది. మన సైన్యం దాడితో అది సగానికి పైగా దెబ్బతింది. అక్కడ కొన్ని యుద్ధ విమానాలు ఉన్నాయని, అవి తీవ్రంగా దెబ్బతిన్నాయని మేం అంచనాకు వచ్చాం. ఆపరేషన్ సమయంలో మన గగనతల రక్షణ వ్యవస్థ, ఎస్-400 క్షిపణి వ్యవస్థ సమర్థంగా పనిచేశాయి" అని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు.

# రష్యా ఉప ప్రధానితో అజిత్ దోవల్ భేటీ.. మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు



జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

**ఏడాది చివరిలో భారత్‌కు పుతిన్**


పుతిన్ ఈ ఏడాది చివరిలో భారత్‌ను సందర్శించనున్నారు. ప్రస్తుతం ఆయన పర్యటన తేదీలను ఖరారు చేస్తున్నట్లు మాస్కో పర్యటనలో ఉన్న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ గురువారం వెల్లడించారు. రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయ్‌గుతో సమావేశమైన ధోవల్ త్వరలో జరగనున్న పుతిన్ భారత పర్యటనపై భారత ప్రభుత్వం ఎంతో ఆసక్తిగా, ఆనందంగా ఉందని చెప్పారు.

### ఈసీ కీలక నిర్ణయం.. ఆ పార్టీలకు ఝలక్




**ఢిల్లీ:** ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్ధీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా ఆరేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను ఈసీ తొలగించింది. రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం చేసింది. ఏపీకి చెందిన ఐదు పార్టీలు, తెలంగాణలో 13 పార్టీలపై ఎన్నికల సంఘం వేటు వేసింది. కాగా, నిబంధనల ప్రకారం.. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడంతో ఈసీ షాక్ ఇచ్చింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పేరుకు మాత్రమే పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి ఎలాంటి కార్యాలయాలు లేవంటూ ఈసీ పేర్కొంది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపు పొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అవ్వగా.. తాజా నిర్ణయంతో ఆ సంఖ్య 2,520కి తగ్గిపోయింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతుండగా.. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా పారదర్శకత పెంచడం.. అవినీతి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం.. దీనిలో భాగంగా నిబంధనలు పాటించని పార్టీలను తొలగించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

### భారత రక్షణ రంగ ఉత్పత్తులు @ రూ.1.51 లక్షల కోట్లు



**ఇంటర్నెట్ డెస్క్:** దేశీయంగా రక్షణ ఉత్పత్తులు ఇటీవల గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ ఉత్పత్తుల విలువ రూ. 1,50,590 కోట్లకు చేరిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే 18శాతం వృద్ధి కనిపించగా.. ఐదేళ్లలోనే 90శాతం వృద్ధి నమోదైందని చెప్పారు. "2024-25 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 1.5లక్షల కోట్లకు చేరుకొని ఆల్‌టైమ్ రికార్డు సాధించింది. గతేడాది 1.27లక్షల కోట్లుగా ఉండగా.. ప్రస్తుతం 18శాతం వృద్ధి నమోదు చేసుకుంది. 2019-20లో రూ. 79వేల కోట్లు విలువైన ఉత్పత్తులు నమోదు కాగా ఇప్పుడది 90శాతం పెరిగింది" అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. డీఆర్‌డీవో, రక్షణ రంగ విభాగాలు సహా అన్ని భాగస్వామ్యపక్షాల సమష్టి కృషి ఫలితంగా ఈ ఘనత సాధ్యమైందన్నారు.

మొత్తం ఉత్పత్తుల్లో డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ (డీపీఎస్‌యూ)తో పాటు ఇతర పీఎస్‌యూలు 77శాతం తయారు చేయగా, మరో 33శాతంలో ప్రైవేటు రంగం పాత్ర ఉందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. రక్షణ పరికరాల కోసం దిగుమతులపై ఆధారపడటాన్ని మన దేశం తగ్గించుకొని, ఆత్మనిర్భరత సాధిస్తుందనడానికి ఇదో నిదర్శనమన్నారు. దేశ అవసరాలను తీర్చడమే కాకుండా, రక్షణ ఉత్పత్తుల ఎగుమతి సామర్థ్యం కూడా భారీగా పెరిగిందన్నారు.

### బిహార్ ఓటమి ఊహించే ఈసీపై రాహుల్ విమర్శలు: కేంద్రమంత్రి



**సాంబ (జమ్మూకశ్మీర్):** త్వరలో జరగబోయే బిహార్ ఎన్నికల్లో ఓటమిని ముందుగానే ఊహించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ విమర్శించారు. ఈసీ, భాజపా కుమ్మక్కయ్యాయంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరికైనా అన్యాయం జరిగిందని భావిస్తే వారు సుప్రీం కోర్టును ఆశ్రయించొచ్చని సూచించారు. ఈసీ అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్‌లో ప్రమాణం చేశానని రాహుల్ గాంధీ తప్పించుకుంటున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయని కేంద్రమంత్రి గుర్తుచేశారు. అప్పట్లో ఈసీని కొనియాడారని, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు తగ్గడంతో ఈసీని తప్పుబడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఆరోపణల్లో నిజం లేదని, ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేస్తోందన్నారు. రాబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని ఊహించి ముందుగానే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాక్‌లో తలదాచుకున్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే 'ఆపరేషన్ సిందూర్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆపరేషన్ కొనసాగుతుందన్నారు. కాల్పుల విరమణ, టారిఫ్‌ల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యల గురించి మాట్లాడుతూ.. 144 కోట్ల పౌరుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని ఇప్పటికే ప్రధాని మోదీ స్పష్టంచేశారన్న అంశాన్ని ప్రతాప్ రావ్ జాదవ్ గుర్తుచేశారు.

# విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదు?



**కరీంనగర్ :** అందుకే అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోవడం లేదు. విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు?పెద్ద ఎత్తున వాటా ముట్టినందునే దీనిపై కాంగ్రెస్ నోరు మెదపడం లేదా,ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విచారణపై మాకు నమ్మకం లేదు.జడ్జీలను, సీఎం, కేంద్ర అధికారులను పిలిచి విచారించే స్థాయి సిట్ కు లేదు సీబీఐ విచారణ కోరడానికి అనేక కారణాలున్నాయి. కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు, ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా? ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నేను దేవుడి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధందమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి.కేటీఆర్ లెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదుఎస్ఐబీని నీచమైన పనులకు వాడుకున్న దుర్మార్గులా మాకు చెప్పేది?బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలికవితకు కూడా నోటీసులిచ్చి ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరపాలి.ఫోన్ ట్యాపింగ్ కాలేదని హరీష్ రావు ప్రమాణం చేయగలరా?కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:కుటుంబ సభ్యులు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్న కేంద్ర మంత్రి.రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు.

కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు, పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను "ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది. ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా. అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?' అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు. ఏమన్నారంటే..రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు. ఈ దేశ, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ నాకు నువ్వు రక్ష, నేను నీకు రక్ష అని చెప్పేలా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా విచిత్రమైన పరిస్థితులులున్నాయి. మీ అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష' అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కలిసి దోచుకుంటున్నాయి. అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుంటే నిలదీయకుండా బీఆర్ఎస్ రక్షణ కవచంగా నిలిచింది. ఈ పార్టీల సంగతి ప్రజలు అర్థం చేసుకోవాలి. అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్ రావును ప్రమాణం చేయమనండి చూద్దాం. కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోవచ్చు.

# బీజేపీ-కాంగ్రెస్ రెండు ఒకటే



-మొదటిపేజీ తరువాయి

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయి" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

**'అందుకే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు'**

బీజేపీ-కాంగ్రెస్ రెండు ఒకటేనని, అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన సాగుతుందన్న కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటరిచ్చారు. అసలు బీజేపీ-బీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారన్నారు. సికింద్రాబాద్ ఎంపీ టిక్కెట్‌ను ఒక బీసీ నుంచి, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ నుంచి కిషన్‌రెడ్డి లాక్కున్నారన్నారు. ఇక జూబ్లీహిల్స్‌శాసనసభ ఉప ఎన్నికలో భాగంగా తమ అభ్యర్థి గురించి ఇంకా సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఉండే సాంప్రదాయాన్ని కేసీఆర్ బ్రేక్ చేశారన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో తమ గెలుపు నల్లేరు మీద నడకేనని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

**అదే మా తపన**

లోకల్ బాడీ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ మంచి సమన్వయంతో ఉందన్నారు మహేస్ గౌడ్. రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలనేది తమ తపన అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లో ఇస్తున్న ముస్లిం రిజర్వేషన్లను తెలంగాణలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జనహిత పాదయాత్ర తనదని,కొందరు ప్రచారం చేస్తున్నట్లుగా ఆ పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ది కాదన్నారు. తమ ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆమోదించాకే ఆ పాదయాత్రను ప్రారంభించామన్నారు

**క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు**

డూ ఆర్ డై నినాదంతో గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ చరిత్రను తుడిచేయాలని భాజపా చూస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందన్నారు. రాజ్యాంగ సంస్థలతో ప్రతిపక్షాలపై కుట్రపూరిత దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. "ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంస్థగా మారింది. ప్రశ్నిస్తే దేశద్రోహులని ముద్ర వేస్తున్నారు. క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు. కాంగ్రెస్ పార్టీ దేశ రక్షణ కోసం పనిచేస్తోంది. భాజపా.. కులాలు, మతాల పేరిట భవిష్యత్తు లేకుండా చేస్తోంది. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్క భాజపా, ఆర్ఎస్ఎస్ నాయకుడు లేడు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# మేడారానికి రైలు దిశగా అడుగులు



**వరంగల్ :** మేడారానికి రైలు మార్గం వేయాలని.. అది కూడా మణుగూరు నుంచి వేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. 15 ఏళ్ల నుంచి ఈ ప్రతిపాదన ఉందని.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఈటెల కోరారు. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. విజయవాడ, ఖమ్మం, కొత్తగూడం నుంచి వచ్చే వారికి ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గే అవకాశం ఉందంటున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచింది. రెండేళ్లకు ఒకసారి జరిగే వన దేవతల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. సుమారు కోటికి మందికి పైగా భక్తులు.. తల్లులను దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈక్రమంలో తాజాగా పార్లమెంటు సమావేశంలో మేడారం జాతర గురించి కీలక అంశం చర్చకు వచ్చింది. మేడారానికి రైలు మార్గం మరోసారి తెర మీదకు వచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.. మేడారానికి రైలు మార్గం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు.. గత 15 ఏళ్ల నుంచి సాగుతుంది. భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి తాడ్వాయి(మేడారం) మీదుగా రాఘవపురం వరకు కొత్త రైల్వే లైను వేయాలని ఈటల రాజేందర్ కోరారు. బుధవారం నాడు పార్లమెంట్‌లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. అలానే మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.మేడారానికి రైల్వే లైను ప్రతిపాదన గత 15 ఏళ్లుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి అనుమతిస్తే.. వరంగల్‌లో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధితో పాటుగా సింగరేణి నుంచి బొగ్గు, ఇతర అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం సులభం అవుతుంది. దీనితో పాటుగా వరంగల్, కాజీపేట రైలు మార్గాలు సైతం మణుగూరుకు కలిసే అవకాశం ఉంది. పైగా ఈ రైల్వే లైను ప్రతిపాదన ఆమోదం పొందితే మణుగూరు నుంచి తాడ్వాయి వరకు ఇకో టూరిజం అభివృద్ధికి బాటలు పరిచినట్లు అవుతుంది.ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తులకు సమయం, ఖర్చులు తగ్గుతాయి. ఖమ్మం, కొత్తగూడెం, విజయవాడ నుంచి జాతరకు వచ్చే భక్తులు వరంగల్ నుంచి కాకుండా.. డైరెక్ట్‌గా మణగూరు నుంచి మేడారం వేళ్లే అవకాశం లభిస్తుంది. ఈ రైల్వే లైను కోసం కేంద్రం సర్వే జరపగా.. మూడు మార్గాలను ప్రతిపాదించారు. దీనిలో ఏదో ఒకదానికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. ఈ రైల్వే లైన్‌కున్న ప్రధాన అడ్డంకి ఏదంటే.. అటవీ శాఖ నుంచి భూములు సేకరించడమే అంటున్నారు అధికారులు.

## ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం



**హైదరాబాద్:** రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండగను త్యాగం చేసి.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ స్వగ్రామంలోని సోదరుల దగ్గరికి వెళ్లి రాఖీలు కట్టారంటూ.. వారందరికీ అభినందనలు తెలిపారు.

**తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు**

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్ నగరానికి ఏమైంది



**హైదరాబాద్ :** ఎంత మంది పాలకులు మారినా ఏమున్నది గర్వకారణం.. ఒక్క భారీ వర్షానికే హైదరాబాద్ మునుగుతున్నది నిజం అని హైదరాబాదీలంతా నెత్తినోరు కొట్టుకుంటున్న పరిస్థితి. విశ్వనగరం అంటూ నాలాలు మూసేసి.. చెరువులను కబ్జా చేసి.. ఎక్కడికక్కడ నీటి ప్రవాహాలకు అడ్డంగా నిర్మాణాలు ఇల్లు కట్టడంతో చిన్న వానకే హైదరాబాద్ మునుగుతోంది. భారీ వర్షాలకు ఇక హైదరాబాద్ అంతా జలమయం అవుతోంది.హైదరాబాద్ నగరాన్ని మరోసారి భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నగరవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమవుతోంది. ముఖ్యంగా మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అధికారులు హై అలెర్ట్ జారీ చేశారు.వరుసగా కురుస్తున్న వర్షాలతో హిమాయత్‌సాగర్ జలాశయంలోకి భారీగా వరద నీరు చేరుతోంది. జలాశయం పూర్తిగా నిండటంతో అధికారులు గేట్లు ఎప్పుడైనా తీయొచ్చని హెచ్చరికలు జారీ చేశారు. దీనివల్ల మూసీ నదిలోకి నీటి ప్రవాహం మరింతగా పెరగనుంది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మూసీ పరివాహక ప్రాంతమైన చంద్రాయణగుట్ట, ఎగ్జిబిషన్ గ్రౌండ్, అంబర్‌పేట, మలక్‌పేట, ముసరాంబాగ్, చాదర్ ఘాట్, కాచిగూడ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలన్న విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి అత్యవసర సహాయం అవసరమైనా వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 040-21111111 ను సంప్రదించవచ్చని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నంబరుకు ఫోన్ చేస్తే వరద ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకొని తక్షణ సహాయం అందిస్తాయి.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాలి**

ముంపు ప్రాంతాల్లో ఉండే వారు ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. విద్యుత్ సరఫరా పరికరాల నుండి దూరంగా ఉండాలి. ప్రభుత్వ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకూడదు. అవసరమైతే ఎలాంటి సంకోచం లేకుండా హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలిహైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మీ జాగ్రత్తే మీ రక్షణ. సహాయానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది.

## రేవంత్ కొత్త రాజకీయం

-మొదటిపేజీ తరువాయి

తట్టుకోలేను. ఈ జాలిని నేను భరించలేను.. అనేతీరుగా కెసిఆర్ విషయంలో రేవంత్ వ్యవహరిస్తున్నారని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.రేవంత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు.. అంతకుముందు టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కెసిఆర్ టార్గెట్ చేసి వేధించారు. ఇబ్బంది పెట్టారు. పర్యాయాలు జైలుకు కూడా తరలించారు. చివరికి ఆయన కూతురు వివాహం ఉన్నప్పటికీ కేసీఆర్ వదిలిపెట్టలేదు. తనను అంతటి ఇబ్బందులకు గురిచేసిన సమయంలో రేవంత్ అనేక పర్యాయాలు కేసిఆర్ ను జైలుకు పంపిస్తానని హెచ్చరికలు జారీ చేశారు. గజ్వేల్ లో కూడా తొడగొట్టి ఇదే తీరుగా సవాల్ కూడా విసిరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ వ్యవహార శైలి ఒక్కసారిగా మారిపోయింది. కెసిఆర్ విషయంలో రేవంత్ జాలి ప్రదర్శిస్తున్నారు. ఉదారతను చూపిస్తున్నారు. అదుపులోకి తీసుకునే అవకాశం వచ్చినప్పటికీ.. ఆ దిశగా అడుగులు వేయడం లేదు.రేవంత్ చేస్తున్న పని జాలి కాదని.. మానసికహింస అని తెలుస్తోంది. వాస్తవానికి కెసిఆర్ 2023 ఎన్నికల ఫలితాలను జీర్ణించుకోలేకపోయారు. తన రాజీనామా లేఖను గవర్నర్ కు ఇవ్వడానికి కూడా ఇష్టపడలేదు. రేవంత్ ముఖ్యమంత్రి కావడాన్ని కెసిఆర్ అసలు జీర్ణించుకోలేకపోయారు. అయినప్పటికీ రేవంత్ కెసిఆర్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆయన క్షేమం కోరి పరామర్శించారు.. ప్రభుత్వపరంగా ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షించారు. రేవంత్ చేతిలో అధికారం ఉన్నప్పటికీ ప్రత్యర్థుల విషయంలో ఏమాత్రం దూకుడు కొనసాగించడం లేదు. ప్రతీకారం తీర్చుకోవడం లేదు.. కాకపోతే ప్రత్యర్థులను ఎలా హింసించాలో అలానే హింసిస్తున్నారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా అరెస్టు చేయడం లేదు. ఎందుకంటే అలా అరెస్టులు చేస్తే ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది. అందువల్లే ప్రత్యర్థులపై మానసికంగా పగ తీర్చుకుంటున్నారు రేవంత్. రాజకీయాలలో సరికొత్త స్టైల్ అవలంబిస్తున్నారు.

## సంపాదకీయం

# శాంతిదూత కాదు.. యుద్ధ పిపాసి

ఒకసారి ఓడి నాలుగేళ్ళ తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చి, అమెరికా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడం చాలా అరుదైన అంశం. అలాంటి అరుదైన అవకాశం దక్కిన అమెరికా అధ్యక్షుల్లో గ్రోవర్ క్లీవ్ లాండ్ ఒకరు కాగా, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరొకరు. ట్రంప్ రెండవసారి అధికారంలోకి రావడానికి అమెరికాలో స్థిరపడ్డ భారతీయులూ తమవంతు కృషిచేసారు. ఎన్నికల వరకు భారత్ తన మిత్రదేశం, మోడీ తన మిత్రుడంటూ పొగిడిన ట్రంప్‌కు అధికారం రాగానే అహం నెత్తికెక్కింది. అక్రమ వలసదారులంటూ అత్యంత చులకన చేసి, కొంత మంది భారతీయులకు సంకెళ్ళు వేసి యుద్ధ విమానాల్లో భారత్‌కు పంపించి, అత్యంత అవమానకరంగా ప్రవర్తించిన ట్రంప్ భారత్‌పై ఇంకా తన అక్కసును వెళ్ళగక్కుతూ భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని ప్రయత్నించడాన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించాలి. అధ్యక్ష ఎన్నికల ముందు వరకు రష్యాకు అనుకూలంగా, పుతిన్ కు రహస్య మిత్రుడిగా పేరొందిన ట్రంప్ తన అవసరం తీరగానే రష్యా పైన, రష్యాకు చిరకాల మిత్రదేశమైన భారత్‌పైన అసూయతో రగిలిపోతూ, టారిఫ్‌ల రూపంలో అర్ధరహితమైన ఆంక్షలు విధించడం అనైతికం. ఏఏదేశాలు ఎవరితో స్నేహం చేయాలో, ఎవరి వద్ద ఆయుధాలు కొనాలో నిర్ణయించడానికి అమెరికాకున్న హక్కేమిటి? అర్హతలేమిటి? ప్రపంచాన్ని శాసించమని ట్రంప్‌కు ఎవరు అధికారమిచ్చారు? ఇతర దేశాలపై అమెరికా కర్ర పెత్తనమేమిటి? ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయం కారణం కాదా? రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి అమెరికా నాయకత్వంలోని నాటో దేశాల నిర్వాకమే మూల కారణం. రష్యాతో చమురు ఒప్పందం కుదుర్చుకోవడమే భారత్ చేసిన తప్పిదంగా అమెరికా భావించడం, భారత్ రష్యాతో ఆయుధ, ఇతర వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం మానుకోకపోతే అధిక టారిఫ్‌లు విధిస్తానని ప్రకటించి, అనుకున్న విధంగానే భారత్‌పై రెండు విడతలుగా 50% వరకు సుంకాలు విధించడం, ఇదే సందర్భంలో చిరకాల ప్రత్యర్థిగా భావించే చైనాపై కేవలం 30 శాతం టారిఫ్ విధించి, టారిఫ్ అమలుకు ఎక్కువ గడువును ప్రకటించడం ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలకు దర్పణం పడుతున్నది. మిత్ర దేశమంటూనే భారత్‌కు వెన్నుపోటు పొడవడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ ఇచ్చే సంకేతమేమిటి? భారత్ ఆర్థికంగా బలపడకూడదనే ఏకైక లక్ష్యమే ట్రంప్‌లో అగుపిస్తున్నది. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కు సంబంధం ఏమిటి? భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగి ఉండడం వలన రష్యా ఆర్థికంగా బలపడి ఉక్రెయిన్‌పై యుద్ధం చేయగలుగుతుందనే ట్రంప్ వాదన సత్యదూరం. ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఆయుధ సహకారం అందించకపోతే ఇన్ని సంవత్సరాలుగా ఉక్రెయిన్ రష్యాతో యుద్ధం చేయగలిగి ఉండేదా? నాటోలో చేరాలనే జెలెన్ స్కీ నిర్ణయమే పుతిన్ ఆగ్రహానికి, ఉక్రెయిన్‌తో యుద్ధానికి మూలకారణం. ఇప్పటికైనా ఉక్రెయిన్ అధ్యక్షుడు తమ దేశం నాటోలో చేరబోదనే హామీ ఇవ్వగలడా? అమెరికా అందుకు ఉక్రెయిన్ ను ఒప్పించగలదా? ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి చరమగీతం పలుకుతానని ప్రగల్భాలు పలికిన డొనాల్డ్ ట్రంప్, యుద్ధం ఆపలేక చివరికి ఉరిమురిమి మంగళం మీద పడినట్టు నెపమంతా భారత్‌పై నెట్టి, ప్రతీకార సుంకాలతో భారత్‌ను బెదిరించడం దశాబ్దాల ప్రజాస్వామ్య అమెరికా చరిత్రకు మాయనిమచ్చ. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతునిచ్చిన రిపబ్లికన్ పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ భారత్‌పై ట్రంప్ విధిస్తున్న వాణిజ్య సుంకాలను తప్పుబడుతూ, భారత్ వంటి బలమైన దేశంతో సంబంధాలను తెంపుకోరాదని సూచించడం గమనార్హం. అమెరికాలో ఇప్పటి వరకు ఎంతో మంది అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. కాని ట్రంప్ వంటి నాయకుడొస్తే ఏం జరుగుతుందో బహుశా అమెరికన్లు ఊహించి ఉండరు. ఇప్పటివరకు తాను ఆరు యుద్ధాలను ఆపానని, తాను లేకపోతే అణ్వాయుధ యుద్ధం జరిగి ఉండేదని, భారత్- పాక్ మధ్య కూడా తానే మధ్యవర్తిత్వం వహించి, యుద్ధాన్ని నివారించానని ట్రంప్ పదేపదే పేర్కొనడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. ఉగ్రవాద దేశమైన పాక్‌కు మద్దతునీయడమే కాకుండా ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ సైనికాధిపతి మునీర్‌తో కలిసి శ్వేతసౌధంలో విందారగించడం ట్రంప్ దిగజారుడు తనానికి నిదర్శనం. అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించానని చెబుతున్న అమెరికా నేడు ఆర్థికంగా పతనమైపోయింది. ఇతర దేశాల బలహీనతలపై దెబ్బకొట్టి, కొర్రీలుపెట్టి పరాన్నజీవిలా మనుగడ సాగించే దుస్థితి అగ్రరాజ్యానికి ఏర్పడడం దౌర్భాగ్యం.తమ వద్దే ఆయుధాలు కొనాలని అమెరికా వాంఛించడం మూర్ఖత్వం. శాంతి వచనాలు వల్లించే అగ్రరాజ్యాధినేత ట్రంప్‌కు ఆయుధాలతో సంబంధమేమిటి? ఒక యుద్ధ పిపాసికి నోబెల్ శాంతి పొందాలన్న ఆశ, ఆరాటం ఎందుకు? అమెరికాపట్ల భారత్ జాగరూకత వహించాలి. భారత్‌పై కక్షతో అమెరికా అధ్యక్షుడు పాక్‌కు ఆయుధ ,ఆర్థిక సహాయం చేసే అవకాశముంది. ఆర్థికంగా పతనమై, ప్రజల తిరుగుబాటుతో ఛిన్నాభిన్నమవుతున్న పాక్‌కు అమెరికా వత్తాసు పలకడమేమిటి? భారత్ ఆర్థిక వ్యవస్థను మృత ఆర్థిక వ్యవస్థగా పేర్కొనడమే కాకుండా భారత్‌లో అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టవద్దని, భారతీయులకు ఉద్యోగాలివ్వరాదని ట్రంప్ బెదిరించడం హాస్యాస్పదం. అమెరికా ఆర్థిక వ్యవస్థలో భారతీయుల స్థానం కీలకమైనది. ఈ విషయాన్ని విస్మరించడం ట్రంప్ హ్రస్వదృష్టికి నిదర్శనం. అమెరికా ఆంక్షలకు తలొగ్గకుండా, భారత్ ఎప్పటి మాదిరిగానే రష్యాకు మిత్రదేశంగా మెలగాలి. అమెరికా దురహంకారానికి లొంగకుండా భారత్ అన్ని రంగాల్లో స్వావలంబన సాధించాలి.

# ఆదివాసీ హక్కుల హననం ఇంకెన్నాళ్లు?



కొండకోనల్లో గలగలాపారే సెలయేళ్ళ మధ్య, పచ్చని ప్రకృతివడిలో జీవించే ఆదివాసీల హక్కులు, సంస్కృతులు, భాషలు, జీవనశైలుల గురించి చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆదివాసీ దినం ముఖ్యఉద్దేశాన్ని మరచి మూడు దశాబ్దాలకు పైగా అయింది. పాలకులు దీన్ని ఒక జాతరలాగా లేదా ఒక పండుగగా దీన్ని మార్చేశారు. అభివృద్ధి పేరుతో జరుగుతోన్న విధ్వంసం వారి జీవితాల పాలిట శాపంగా మారింది. నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలు గానీ, కనీస మౌలిక సదుపాయాలు గానీ వారికి అందుబాటులోకి రాలేదు. తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారు. తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి. అటవీ వనరులపై ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై 1982 ఆగస్టు 9వ తేదీన జెనీవాలో 26 మందితో ఒక సమావేశాన్ని నిర్వహించారు. 140 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలోనే అంతర్జాతీయ ఆదివాసీ దినం తేదీని ఖరారు చేశారు. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం నేటికి ఐదువేల ఆదివాసీ తెగలు, 6700 భాషలు మనుగడలో ఉన్నాయి. మన దేశంలో 467 ఆదివాసీ తెగలు ఉండగా, వాటిలో 92% ఈనాటికీ అడవిపైనే ఆధార పడి, అర్ధాకలితో జీవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 37 కోట్ల మంది ఆదివాసీలు వివిధ రకాల వివక్షలు ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతుల రక్షణ కోసం ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానాలు, విధానాలు, అభివృద్ధి ఆశయాలు ఆచరణలో తుంగలో తొక్కేస్థితి. ఆదివాసీల అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితిలో సంతకం చేసిన భారతదేశం లో ఆదివాసీలపై అనుసరిస్తున్న అత్యంత అమానుష విధ్వంసకాండ ఫలితంగా నిలువనీడ కూడా లేని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం చేపడుతోన్న ఆదివాసీ వ్యతిరేక చర్యలు వారిని నిత్యనిర్వాసితులుగా తయారు చేసింది. ద్రౌపది ముర్ముకి రాష్ట్రపతి పదవి ఇచ్చినంత మాత్రానే మోడీ ప్రభుత్వం ఆదివాసీలకు ఎంతో చేసినట్లు ప్రచారం చేస్తోంది. కానీ కనీసం రాష్ట్రపతి స్వగ్రామంలో సైతం కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడాన్ని కప్పిపెడుతోంది కేంద్రంలోని ప్రభుత్వం. 805 ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని 1980లో వేసిన భూరియా కమిషన్ చేసిన సిఫార్సులను సైతం బుట్టదాఖలు చేశారు. ఐదవ షెడ్యూల్‌లో ఈ ఆదివాసీ గ్రామాలు లేకపోవడం వల్ల 1 ఆఫ్ 70 లాంటి చట్టాలు అమలు కావడం లేదు. ఆదివాసీ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, తమ సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణ కోసం శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఆదివాసీలు అనేక హక్కులు సాధించుకోగలిగారు. ఆ ఉద్యమాల ఫలితంగా 1 ఆఫ్ 70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాలు ఆదివాసీలు సాధించుకోగలిగారు. కానీ ఆచరణలో అవి అమలు చేయడంలేదు. ఇక అడవులనూ, వనరులనూ, ఖనిజాలనూ కార్పొరేట్లకు ధారాదత్తం చేసే ప్రయత్నంలో మోడీ ప్రభుత్వం చేస్తోంది. అదానీకి, అంబానీకి, మిట్టల్‌కు అటవీ సంపద కట్టబెడుతోంది మోడీ ప్రభుత్వం. అంతకంటే ఘోరంగా 2019లో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం చట్టప్రకారం ఆదివాసీలుగా నిర్ధారించబడని వారంతా నేరస్థులు. కనుక వారిని అడవుల నుంచి గెంటివేయాలన్న తీర్పు ఆదివాసీల నెత్తిన కత్తిలా వేలాడుతూనే ఉంది. అటవీ, అటవీయేతర భూములను, ఉమ్మడి భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా వున్నందున వీటిని నిర్దాక్షిణ్యంగా రద్దు చేయడానికి అటవీ సంరక్షన నియమాల పేరుతో 2023 లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటి వరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురవుతాయి.

మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్‌ను సృష్టిస్తామంటూ మోడీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించింది. గత మార్చిలో చత్తీస్ గఢ్ రాష్ట్రంలో 7000 ఎకరాల్లోని చెట్ల నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో గత మే నెలలో 2324 ఎకరాల్లో 1,23,000 చెట్లు నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో బైలదిల్లా 1, బైలదిల్లా 2, బైలదిల్లా 3 గనులను ప్రైవేటుపరం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన దంతెవాడ, కాంకేరు జిల్లాల్లో 7000 ఎకరాల గనులు 50 సంవత్సరాలకు లీజుకిచ్చారు. బాక్సైట్ ఖనిజాల కోసం తూర్పు కనుమలు జల్లెడ పడుతున్నారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం టెండర్లు పిలిస్తే 58 జాతీయ, అంతర్జాతీయ బహుళజాతి సంస్థలు దానికి హాజరయ్యారంటే ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్నదేమిటో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఎపిఒ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేస్తోన్న చర్యలు ఆదివాసీల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నాయి. అటవీ భూములలో టైగర్ జోన్లు, ఎలిఫెంట్ జోన్లు, ఎకో టూరిజం సౌకర్యాలు వంటి కొన్ని అటవీయేతర కార్యకలాపాలను ప్రభుత్వం అనుమతిస్తోంది. వీటికి ప్రపంచ బ్యాంకు నిధులను సమకూరుస్తోంది. అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా భారత దేశంలో గత 50 ఏళ్ళలో దాదాపు 5 కోట్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆదివాసీ ప్రాంతాల్లోని దీర్ఘకాలిక పోషకాహార లోపం, రక్తహీనత వారిని అనారోగ్య కుహరంలోకి నెడుతోంది. రక్షిత మంచినీరు, వైద్యం వారికి అందని ద్రాక్షగానే మిగిలింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివాసీలు తమ హక్కుల కోసం, ప్రత్యేక సంస్కృతీ సాంప్రదాయాల రక్షణకోసం, అడవులు, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజ మార్పుకోసం జరిగే ఉద్యమాల్లో ఆదివాసీల హక్కుల సాధన కూడా ఒక భాగం. ఆ ఉద్యమాల ద్వారానే ఆదివాసీల హక్కుల సాధన సాధ్యమవుతుంది.

# బీహార్‌లో ఈసీ ఘరానా మోసం




ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్-ఇ.సి) తాజాగా విడుదల చేసిన అడ్వర్టయిజ్‌మెంట్ల హడావుడి పచ్చి కపటత్వానికి పరాకాష్టగా వుంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా తాను చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓట్ల పరిశీలన(సర్)లో అందరినీ కలుపుకుని పోతున్నట్టు చాటుకునేందుకే అది ఉద్దేశితమైంది. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలూ పాల్గొంటున్నాయని ఆ అడ్వర్టయిజ్‌మెంట్ చెబుతున్నది. ఇప్పటి వరకూ దేశంలో తీసుకువచ్చిన ఎన్నికల సంస్కరణ లన్నీ ఇ.సి, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే జరిగాయి. ఆఖరుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి) కూడా రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రాతిపదికతోనే రూపొందింది. ఎం.సి.సి కి ఎలాంటి రాజ్యాంగ ఆధారం లేకున్నా ఈ పద్ధతికి వున్న బలం, దృఢత్వం వల్ల దాని అమలుకు సవాళ్లు లేకుండా పోయాయి.బీహార్‌లో సర్ నేపథ్యంలో జాతీయ పార్టీలన్నీ ఇ.సి తో చర్చలు జరిపినా ఈ భారీ కసరత్తు చేపట్టబోతున్నట్టు కనీస సూచనగా కూడా చెప్పింది లేదు. కనుక ఇ.సి చెబుతున్నట్టు ఇది అందరి భాగస్వామ్యంతో నడుస్తున్నదనడం కన్నా సత్యదూరం మరేమీ వుండదు.ఏమైనా, ఈ విషయంలో మొదటి దశలో ఇ.సి ఒక బూటక లక్ష్యం వెల్లడించిన తీరులోనే తేలిపోయింది. ఇది అత్యంత ఆందోళన కలిగించేదని. ఇది ఏ విధంగానూ పున:పరిశీలన కానే కాదు. నిజానికిది మొత్తం తిరగదోడే తతంగం. స్వతంత్ర భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పిన తీరు మౌలికంగా వయోజన ఓటింగు హక్కు ప్రాతిపదిక పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొప్ప నమూనాగా తీర్చిదిద్దబడింది. మొదటి ఎన్నికల కమిషనర్ దీనికి రెండు ప్రాథమిక కొలబద్దలపై వాస్తవ రూపమిచ్చారు. మొదటిది-సర్వజనులకూ ఓటు హక్కు ఇవ్వడం. రెండవది-ఓటర్ల జాబితా రూపకల్పన బాధ్యత ఎన్నికల సంఘానిది తప్ప వ్యక్తిగతంగా ఆ ఓటర్లపై వుంచకపోవడం. రాజ్యాంగంలోని 326వ అధికరణం సార్వత్రిక ఓటు హక్కు కల్పించాలని స్పష్టంగా చేస్తున్న నిర్దేశం వల్లనే ఇది జరిగింది. పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఏ సమయంలోనూ ఓటరుపై పెట్టింది లేదు. 326వ అధికరణాన్ని గనక లోతుగా పరిశీలిస్తే ఓటు హక్కు సార్వత్రిక కల్పనపై తప్ప పౌరసత్వంపై వక్కాణింపు ఇవ్వలేదు. ఓటర్ జాబితాల పరిశీలన నిరంతరం జరుగుతుంటుంది. ఆ విధంగా తాజా పర్చే ప్రక్రియకూ భరోసా వుంటుంది. ప్రస్తుత ఇ.సి పరమ పవిత్రమైందిగా చెబుతున్న 2003 ఓట్ల సవరణలో కూడా ఓటర్ల నుంచి పౌరసత్వ ఆధారం ప్రత్యక్షంగా అడిగింది లేదు. ఇ.సి పాత రికార్డులు, ఆ కాలపు మీడియా నివేదికలు ఈ వాస్తవానికి నిదర్శనంగా వున్నాయి. కానీ సర్ ప్రక్రియ కృత్రిమంగా సృష్టించిన పేరు గనకే ఈ రికార్డులలో ఎక్కడా కనిపించదు. అది సమగ్రమైంది కాదు, స్థూలమైందీ కాదు. ఇది పౌరసత్వాన్ని నిరూపించే బాధ్యత ఓటరుపై మోపుతున్నది. మొదటి నుంచి అనుసరిస్తున్న ప్రాథమిక సూత్రాలకే ఇది వ్యతిరేకం. జులై 27న ఇ.సి విడుదల చేసిన పత్రికా ప్రకటన మేరకు 7.24 కోట్ల నమోదు (ఎన్యూమరేషన్) పత్రాలు సేకరించబడ్డాయి. ఈ పేర్లు మాత్రమే రిజిస్టర్‌లో చోటు పొందుతాయి. కానీ 2025 జూన్ 24న సర్ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు వున్నాయి. మిగిలిన వారు చనిపోయారనీ (22 లక్షల మంది) తమ నివాసాన్ని శాశ్వతంగా మార్చుకోవడమో లేక ఆచూకీ తెలియకపోవడమో (36 లక్షలు) జరిగిందనీ, ఒకటి కన్నా ఎక్కువ చోట్ల నమోదైనారనీ (7 లక్షలు) ఇ.సి చెబుతున్న మాట. తక్కిన వారు కారణమేదైనా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడటం లేదని (వీరి సంఖ్య చెప్పడం లేదు) అంటున్నది. సర్ ఉత్తర్వు ప్రకారం ఈ 65 లక్షల మందికి ఓటర్ల జాబితా డి.ఇ.ఆర్ లో చోటు వుండదు. నిజంగా ఇంత పెద్ద సంఖ్య చాలా ఆందోళన కలిగిస్తుంది. 2020 ఎన్నికలలో బీహార్ ఓటర్ల సంఖ్య 7.36 కోట్లయితే 2025లో అంతకన్నా తక్కువగా వుంటుందన్న మాట. గత రికార్డులను బట్టి చూస్తే ఇది అత్యంత అసాధారణ పరిణామం. అదే అనేక ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఎవరైనా సరే శాశ్వతంగా రాష్ట్రం నుంచి వలస వెళ్లిపోయారని నిర్ధారించే ముందు ఒక్కొక్కరి విషయమై క్షుణ్ణంగా విచారణ జరపాల్సిన అవసరం వుండదా? కేవలం 30 రోజులలో 36 లక్షల మంది వ్యక్తులు శాశ్వతంగా వలస పోయారని విచారణ చేయడం ఎలా సాధ్యమవుతుంది? బీహార్‌కు చెందిన వలస కార్మికులపై చేసిన ఒక అధ్యయనం ప్రకారం వారిలో 90 శాతం మందికి ఈ ఫారాలు సమర్పించడం మాట అటుంచి అసలు సర్ గురించి తెలియనే తెలియదు. ఇక పెద్ద సంఖ్యలో చనిపోయినట్టుగా ప్రకటించిన వారి విషయానికి వస్తే 2025 సంపూర్ణ జాబితాలో ప్రస్తావనే లేకుండా దీన్ని ఎలా నిర్ధారిస్తారన్నది కూడా ప్రశ్న. ఒక్కసారి గనక అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మొత్తం డి.ఇ.ఆర్ ప్రచురించినట్టయితే ఇది మరింత స్పష్టమవుతుంది. తీవ్రమైన తేడాలున్నట్టు అర్థమవుతుంది. జాబితా ప్రామాణికత గురించి ఒక అంచనాకు రావడానికి వీలుగా ప్రముఖ సెఫాలజిస్టు యోగేంద్ర యాదవ్ ఓటరు జనాభా నిష్పత్తి (ఇ.ఆర్) అనేది రూపొందించారు. జులై నెల మొదట్లోనే బహుళ పార్టీల ప్రతినిధివర్గం కలుసుకున్నప్పుడు బీహార్ ఓటర్ల జాబితాలో 20 శాతం బూటకమని సి.ఇ.సి ప్రకటించారు. ఆ కారణంగా వాటిని తొలగించాలని సి.ఇ.సి చెప్పిన నేపథ్యంలో ఈ లెక్క అవసరమవుతుంది. అసలు మొత్తం ప్రక్రియ ముగియకుండానే ఇలాంటి నిర్ధారణ ప్రకటించడమంటే దాన్ని ముందే నిర్ణయించారనీ, ఇష్టానుసారం నిర్ణయించారని భావించాల్సి వుంటుంది. జనాభా అంచనాలపై సాంకేతిక బృందం నివేదిక (2019) లోనూ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలు రాష్ట్రాల వారీగా సంవత్సరాలు, వయస్సుల వారీగా జనాభా లెక్కల ప్రాతిపదికన తయారు చేసిన అంచనాలు ఇందుకు అత్యుత్తమమైన ఆధారవనరుగా వుంటాయి. ఇటీవల అంటే జనవరి 2025లో కూడా భారత ప్రభుత్వం, ఇ.సి.ఐ లు ఈ అంకెలనే ఉపయోగించుకున్నాయి. డి.ఇ.ఆర్ లో అర్హులైన ఓటర్ల సంఖ్యను ఆ వయస్సుల వారీ సంఖ్యతో భాగిస్తే ఇ.ఆర్ నిష్పత్తి వచ్చేస్తుంది. ఈ స్కోరు వంద శాతం వస్తే బాగా చక్కగా సరిపోయినట్టు భావించాలి. 2024లో చూస్తే ఈ అఖిల భారత స్కోరు 99 శాతం వుంది. తేడా ఒక్క శాతమే గనక ఇది ఆరోగ్యకరమైన పరిస్థితి. 97 శాతం స్కోరుతో బీహార్ జాతీయ సగటు కంటే కొంత వెనకబడి వుంది. అంటే ఆ ఓటర్ల జాబితా పెంచడంగాక కొంచెం తగ్గించబడిందని భావించాలి. జూన్ 24న సర్ ప్రకటన వెలువడిన రోజున బీహార్‌లో ఇ.ఆర్ నిష్పత్తి 97 శాతం. అప్పటికి ఇ.సి చెప్పినట్టు సర్ ప్రకారం మరింత కుదించక ముందే అంత తక్కువగా వుందన్నమాట. గత అయిదు ఎన్నికలతో పోలిస్తే ఇది చాలా ఆకస్మికమైన తీవ్రమైన తగ్గుదల. అంతేగాక మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా తక్కువగా వుంది.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి..



**కొల్చారం,ఆగస్టు09(సూర్యరేఖ)** అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ఆప్యాయత అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణిమ అని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు ఆనందోత్సాహాలతో జరుపుకునే రాఖీ పండుగ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. రక్షాబంధన్ వేడుకల సందర్భంగా ప్రజల నడుమ సోదర భావం మరింతగా ఫరిడవిల్లాలని ఆకాంక్షించారు.మెదక్ జిల్లా ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సామాజిక సేవకు ముందుకు రావాలి..



**కామారెడ్డి,ఆగస్టు09(సూర్యరేఖ)** రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో బాలసదన్ లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఎం.స్వరూపా రాణి,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి,లు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...రక్షాబంధన్ కార్యక్రమం ఒకరికి ఒకరు రక్షగా ఉండాలని,అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని,తోటి వారి పట్ల మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు. సిడీపీఓ ఎం.స్వరూపారాణి మాట్లాడుతూ... బాలసదన్ లో రోటరీ క్లబ్ వారు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సంతోషంగా ఉందని,రక్షాబంధన్ కార్యక్రమం మన దేశంలో ఆడపడుచుల పండగగా రక్షాబంధన్ ను పిలుచుకుంటారని తెలియజేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు పరీక్ష అట్టలను,కంపాక్స్ బాక్స్ మరియు పరీక్ష కిట్టును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు శంకర్,ట్రెజరర్ రమణ కుమార్ రోటరీ మెంబర్స్ బాలరాజు, ధనుంజయ్,నాగభూషణం,దత్తాద్రి రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,బాలసదన్, సూపరిండెంట్ సంగమేశ్వరీ,తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు కానుకలు అందించిన బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత



**బెల్లంపల్లి,ఆగస్టు09(సూర్యరేఖ)** బెల్లంపల్లిలోని కాంటాచౌరస్తాలో నల్లుల సంగీత అడ్వకేట్ మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు పూర్వం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి -స్రవంతి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి పునస్కరించుకొని రఘునాథ్ వీరబల్లి స్రవంతి పేరిట రాఖీలు,చీరలు,పసుపు కుంకుమ, గాజులు,పువ్వులు,స్వీట్లు కానుకగా ఇవ్వడం జరిగింది.అనంతరం ఆమె మాట్లాడుతూ...మోడీ క్యాంటీన్ అంటే ప్రజాసేవ కోసమే అని,బీదవారికి విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు అండదండలుగా ఉండాలని ఉద్దేశంతో ఈకార్యక్రమం మొదలు పెట్టామని తెలిపారు.మోడీ అంటే ప్రజల్లో అపార నమ్మకం అని ఈ సందర్భంగా వారు తెలిపారు. మోడీ క్యాంటీన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందిస్తామని ఆమె తెలిపారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

**ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ)**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 09(సూర్యరేఖ)** నాంపల్లి గాంధీభవన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి మీ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పార్టీ ప్రతిష్ఠతకు కృషి చేస్తానాని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావును కలసి సన్మానించారు.అనంతరం మిత్రకృష్ణ మాట్లాడుతూ...ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.గత 10 సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో బియ్యం,ఆరోగ్యశ్రీ పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు,తదితర సంక్షేమ పథకాలు వర్తించక పెద ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు.పేదల ఇబ్బందులు దూరం చేసేందుకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.

## రాఖీ పండుగకు బస్సులలో కిక్కిరిసిన జనాలు..



**నిజాంపేట,ఆగస్టు09(సూర్యరేఖ)**మండల కేంద్రంలో ఉదయం చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది.ఈ చిరుజల్లుతో కూడిన వర్షం మొక్కజొన్న పత్తి పంటకు ఎంతో మేలు చేస్తుందని రైతులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. అలాగే రాఖి పూర్ణిమ పండుగ రోజున తోడబుట్టిన వాళ్లకు రాఖీలు కట్టేందుకు బైకులపై వెళ్లే వారికి వర్షం కురవడం ఇబ్బందిగా మారింది. వర్షానికి లెక్క చేయకుండా రాఖీలు కట్టడానికి తోబుట్టువులు బైకులపై ప్రయాణం సాగించారు.అలాగే రాఖీ పండుగ సందర్భంగా బస్సులలో మహిళల ప్రయాణం రద్దీగా మారాయి. బస్సులో కిక్కిరిసిన జనాలతో ప్రయాణికులు ప్రయాణాన్ని సాగించారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ పర్వదినం..

**మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు నివాసంలో రక్ష బంధన్ వేడుకలు**





**ఉప్పల్,ఆగస్టు 09 (సూర్యరేఖ)**మల్లాపూర్ మాజీ కౌన్సిలర్,మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులుకు తోబుట్టువులు విజయలక్ష్మి,భ్రమరాంబ,సరస్వతి,లు రాఖిలు కట్టారు.ఈ సందర్భంగా కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ. ప్రేమానురాగాలకు రాఖీ పౌర్ణమి ప్రతీక దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భమని ఆయన తెలిపారు. రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని ప్రజల్లో సహోదరత్వాన్ని మరింతగా పెంపొందిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రేమనుబంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను ప్రజలంతా ఆనందోత్సాహల్లో జరుపుకోవాలని ఆయన కోరారు.

## చెల్లిచే రాఖీ కట్టించుకుని ఆశీర్వదించిన బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వరికుప్పల గంగాధర్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 09(సూర్యరేఖ)** అలకలు పోట్లాటలు బుజ్జగింపులు ఊరడింపులు ఎన్నెన్నో అద్భుతాలు అన్నా చెల్లి,అక్కా తమ్ముడు బంధంలో ఏళ్లు గడిచినా చెదరని బంధం రాఖీ పౌర్ణమి సందర్భంగా బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం విద్యార్థి విభాగం ప్రధానకార్యదర్శి వరికుప్పల గంగాధర్ కు చెల్లిచే రాఖీ కట్టించుకుని ఆశీర్వదించారు.

## రాఖీ బంధాన్ని వివరించిన మధిర సత్యనారాయణ..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 09(సూర్యరేఖ)** రాఖి పౌర్ణమి సందర్భంగా జియాగూడ డివిజన్ లోని ఇమంపురా నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,కుమారుడి దీపక్,లకు చిన్నారులు ధ్రువీక భావిఖ రుచి తదితరులు రాఖిలు కట్టారు.చిన్నరాలకు బహమతులు ఇచ్చి మధిర సత్యనారాయణ మాట్లాడుతూ...రాఖి పండుగ ప్రేమ అనురాగాలకు అక్కాచెల్లలా,అన్నదముల అనుభందానికి ప్రతీక అని,చెల్లెలకు,అక్కలకు అన్న,తమ్ములు కష్ట,సుఖల్లో ఎల్లప్పుడు రక్షగా ఉండాలనేదే రాఖి పండుగ ఉద్దేశమని,రాఖీ బంధాన్ని మధిర సత్యనారాయణ వివరించారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మేడ్చల్ మల్కాజ్గిరి ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా వి.అరుణ్ కుమార్ గౌడ్ నియామకం



**ఉప్పల్,ఆగస్టు09(సూర్యరేఖ)**తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మేడ్చల్ మల్కాజ్గిరి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఉప్పల్ కు చెందిన వి.అరుణ్ కుమార్ గౌడ్,ను నియమించినట్టు సంస్థ చైర్మన్ మాధవ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అరుణ్ కుమార్ గౌడ్,కు అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్,మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ,లకు కృతజ్ఞతలు తెలియజేశారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని,బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని అని తెలిపారు.సంస్థ అభివృద్ధికి శాయశక్తులకు చేస్తానని పేర్కొన్నారు.హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందిస్తానని నా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచిన ట్లుందని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ మెంబర్గా నియమితులైన అరుణ్ కుమార్ గౌడ్,కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రావణ పౌర్ణమి పూజలు





ఆకుల గోవర్ధన్ కుటుంభం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ..

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 09(సూర్యరేఖ)** కార్వాన్ లోని మహిమాన్విత దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రావణ మాస పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షులు బి.రామ్,కార్యదర్శి బి.చంద్రకాంత్ పాలక వర్గ సభ్యులు,ప్రతినిధులు పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ పవిత్ర దినాన ఆకుల గోవర్ధన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా సంఘ సేవకులు మదన్ జాదవ్,పడాల అనంత కృష్ణ,దేవర శ్రీనివాస్,పంబీ శ్రీనివాస్,ఏ.సాయి తదితరులు పాల్గొన్ని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పడాల అనంత కృష్ణ మాట్లాడుతూ...హిందూ సంస్కృతి సంప్రదాయంలో ఎంతో పవిత్రమైనది శ్రావణ మాస పౌర్ణమి అని,ఈ రోజు రక్షా బంధన్ పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొంది,అన్నప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులువి.కండోజీ,జాయింట్ సెక్రటరీ జె.అనిల్ కోశాధికారి బి.లక్ష్మణ్,తదితర ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా 65వ భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్..



**ఉప్పల్,ఆగస్టు 09(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్, మల్లాపూర్ డివిజన్లలో 65వ భారత యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంగా జరిగిన వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు అశోక్ మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి సచిన్,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు నాయక్,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మెరుపుల జయంత్,ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ...యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్,మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,సాగ శ్రీధర్,భాను సీదులు భాస్కర్ బిన్నీ చింటూ సాయి,శంకర్, గౌతమ్ అరుణ్ పాషా సురేష్ ప్రధాన కార్యదర్శి గడ్డం వినేష్,ఉపాధ్యక్షులు ప్రణీత్,ఆర్గనైజషన్ సెక్రటరీ పర్వేజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రీధారణ యజ్ఞం..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు09(సూర్యరేఖ)** కార్వాన్లోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ భవన్లో గాయత్రి యజ్ఞం యజ్ఞోపవీత ధారణ,సత్యనారయణ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మన హిందు సాంప్రదాయంలో కొంత మంది జంధ్యం ధరించే ఆచారమున్నది.ముఖ్యంగా హిందు మతంలో బాలురు వివాహ సమయం ముందు చేసే ప్రక్రియ 'ఉపనయనం'దీనినే ఒడుగు జంధ్యం అని పిలుస్తుంటారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యకులు ఉత్తరపల్లి కృష్ణ,మార్కండేయ భవన్ ట్రస్ట్ యువజన సంగం సభ్యులు సి.చంద్రమ్ ఎన్.నర్సింగ్ రావు,హరిదాసు,గోపాల్ తదితరులు పాల్గొని భక్త మార్కండేయ ఆశీస్సులు స్వీకరించడం జరిగింది.

# తోబుట్టువులకు పవిత్రమైన పండుగ రక్షాబంధన్





**నిజాంపేట,ఆగస్టు09(సూర్యరేఖ)** రక్షాబంధన్ తోబుట్టువులకు పవిత్రమైన పండుగని, ప్రతి కష్టంలో సోదరులుతోడుంటారని విశ్వాసానికి గుర్తు రాఖీ పండుగ ప్రతి శ్రావణమాసంలో జరుపుకుంటారు. సోదరీ,సోదరీమణుల మధ్య అనుబంధానికి ప్రేమకు గుర్తుగా ఈ పండుగ గుర్తు చేస్తుంది.ఈ మేరకు నిజాంపేట మండల వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తమ తోబుట్టువులకు మహిళలు రాఖీలు కట్టి తమ ప్రేమ ఆప్యాయతలను పంచుకున్నారు.రాఖీ అంటే రక్షణ అని సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా రక్షణగా అండగా ఉండాలని ఆకాంక్షిస్తారు.ఈ రక్షాబంధన్ అక్క తమ్ముళ్లు అన్నా చెల్లెల్లు ప్రేమానురాగాల మధ్య రాఖీలు కట్టించుకుని స్వీట్లు పంచుకొని కట్న కానుకలను స్వీకరించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

## అన్న చెల్లి అనుబంధానికి ప్రతిరూపం రాఖీ పౌర్ణమి..

అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు..



**కొల్చారం,ఆగస్టు09 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో రాఖీ పండగ పురస్కరించుకుని ప్రతి సంవత్సరం వచ్చే రాఖీ పండుగ చెల్లెలు,అక్క తమ్ముడు,అనుబంధానికి రాఖీ పండగ అంటే అత్తగారి ఇంటి నుండి ఆరు నూరైనా అన్నకు రాఖీ కట్టడానికి చెల్లెలు తప్పకుండా వస్తుందని తమ్మునికి రాఖీ కట్టాలని అత్తగారి ఇంటి నుండి అక్క వస్తుందని ఇంటి అక్కచెల్లెళ్ల కోసం అన్నదమ్ములు ఏ పనికి పోకుండా రాఖీ కట్టు కోవడం కోసం ఇంటి దగ్గరనే ఉంటారు. అక్క చెల్లెల్లు బావలు వస్తారని ఎదురు చూస్తూ ఉంటారు.రాఖీ పండగ అంటేనే ఆడపడుచులకు కొండంత పండగ అందుకే రాఖీ పండుగను ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారు. కొల్చారం మండలంలో అన్ని గ్రామాలలో రాఖీ పండుగను అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## నాచారం కార్పొరేటర్ నివాసంలో ఘనంగా రాఖీ సంబరాలు..



**ఉప్పల్,ఆగస్టు 09(సూర్యరేఖ)** రాఖీ పౌర్ణమి సందర్భంగా డివిజన్ లోని మహిళా నాయకురాళ్లు నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ నివాసంలో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కు వారి సోదరి పద్మ నరసింహ జెల్లా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామేశ్వరి బాలమణి,సువర్ణ, సుగుణాకర్ రావు,ఆదిలక్ష్మి,చంద్రశేఖర్,లక్ష్మీ,లీల, భారతమ్మ భాగ్య అజ్మీరి,లతా,వాణి,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

ఏరియా జిఎం జి.దేవేందర్



**మందమర్రి,ఆగస్టు09(సూర్యరేఖ)** అక్కాతమ్ముళ్ళు,అన్నా చెల్లెళ్ల ఆత్మీయ మధురానుబంధమే రక్షాబంధన్ అని సింగరేణి ఏరియా జిఎం జి.దేవేందర్ అన్నారు.శనివారం జిఎం కార్యాలయం మహిళా ఉద్యోగులు జిఎం ఛాంబర్లో జిఎంకు కార్యాలయ మహిళా ఉద్యోగులు రాఖీలు కట్టి రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రాఖీ పండగ అని, అనుబంధాలకు ప్రతీకగా జరుపుకునే రక్షా బంధన్ వేడుకలను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకొని ఆత్మీయానురాగాలను పెంపొందించాలని అన్నారు. అమ్మలోని మొదటి అక్షరం అ,నాన్నలోని రెండో అక్షరంని కలిపి దేవుడి ఇచ్చిన బంధమే అన్న..అని అమ్మలోని ఆప్యాయత,నాన్నలోని బాధ్యతను తీసుకునే అన్న జీవితాంతం సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరీ మణి సోదరుని మణికట్టుకు కట్టే రక్ష అని అన్నారు.సోదర సోదరీ మణులు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగే రాఖీ అని,సోదరీ జీవితానికి సోదరుడు ఎప్పుడూ రక్షగా ఉంటాను అని,మాట ఇచ్చే రక్షా బంధన్ అని అన్నారు.కుల మతాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పండగ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారా యణ,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,సివిల్ ఎస్ఇ రాము,ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ,జిఎం కార్యాలయ పిట్ సెక్రటరీ గీతిక, కార్యాలయ మహిళ ఉద్యోగినులు పాల్గొన్నారు.

# హిమాయత్‌సాగర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై రాకపోకలు నిలిపివేత





**రాజేంద్రనగర్,ఆగస్టు09(సూర్యరేఖ)** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి హిమాయత్ భారీగా వరద పోటెత్తింది.భారీ వర్షాలకు హిమాయత్ సాగర్‌కు భారీగా వరద వస్తున్నది.దీంతో జలమండలి అధికారులు నాలుగు గేట్లు ఎత్తి నీటిని మూసీలోకి విడుదల చేస్తున్నారు.దీంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తున్నది.ఈ నేపథ్యంలో హిమాయత్‌సాగర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు బ్రిడ్జిపై నుంచి భారీగా వరద నీరు పొంగి పొంగిపోతుంది.దీంతో ముందు జాగ్రత్తగా అధికారులు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు.రాజేంద్రనగర్ నుంచి హిమాయత్ సాగర్ వైపు వెళ్లే సర్వీస్ రోడ్డుపై పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి.
వాహనాలను మళ్లించి పర్యవేక్షిస్తున్నారు.దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూసినదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు,పోలీసులు అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1763.5 అడుగులు కాగా,ప్రస్తుత నీటిమట్టం 1763.1 అడుగులుగా ఉంది.

**మూసీ నది పరీవాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు..**

హిమాయత్ సాగర్ నుంచి వస్తున్న నీటితో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో మూసీ నది పరిసరాల్లో ఉండే లోతట్టు ప్రాంతాల ప్రజలు.. ముఖ్యంగా పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు.వర్షాలు ఇంకా కొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.వరద ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపడుతున్నారు.ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలకు ట్రాఫిక్ మళ్లింపుల గురించి సమాచారం అందిస్తున్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండటం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

## ఆకారపు అరుణ్ పటేల్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన ఉచిత మహిళా బస్సు ప్రయాణికులు

**ఉప్పల్,ఆగస్టు09(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం,రాఖీ పౌర్ణమి సందర్భంగా "భారత్ కి బేటియోం కేభాయ్"నారి సురక్షకా రక్షక్-రాహుల్ భయ్యా"లో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.ఉచిత బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,యువజన కాంగ్రెస్ నాయకులుకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,లకు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. బస్సులో ఉన్న మహిళలు ఇంకా 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని,సీఎం రేవంత్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలని



ఆకాంక్షించారు.గృహ జ్యోతి, సన్న బియ్యం,రేషన్ కార్డు లాంటి పథకాలు బాగున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి కిషోర్,సచిన్,ఉప్పల్, హబ్సిగూడ



రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి వాసునాయక్,అశోక్,బాపి రెడ్డి,బిన్నీ, భాను భాస్కర్,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ..ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..







**రాజేంద్రనగర్,ఆగస్టు09(సూర్యరేఖ)** సోదర సోదరీమణుల మధ్య ప్రేమ,ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజలంతా శనివారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతీ ఇంట్లో సోదరి మణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు.యువతులు, మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది.రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి యువ నాయకులు శీలం తిరుపతిరెడ్డి నివాసంలో సోదరీమణులు శీలం తిరుపతిరెడ్డికి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పండుగ సందర్భంగా ఆడపడుచుల రాకలతో ప్రతీ ఇళ్లు బంధుమిత్రులతో కళకళాడాయి.స్వీట్లు,రాకీ దుకాణాలకు ప్రజలంతా తరలివచ్చి తమకు కావాల్సిన స్వీట్లు,రాఖీలు కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ. అన్నాచెల్లెళ్ల అక్కాతమ్ముళ్ల అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తోందని ఆయన అన్నారు.రక్షాబంధన్ పండుగ అనేది మన సంప్రదాయ విలువలను ప్రతిబింబించే మహత్తర వేడుకగా అభివర్ణిస్తున్నారు.ప్రేమ,సామరస్యాన్ని పెంపొందించే ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

## నాచారం కార్పొరేటర్ దంపతులకు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాహిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం ప్రతినిధులు..



**ఉప్పల్,ఆగస్టు 09 (సూర్యరేఖ)** ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం తార్నాక బ్రాంచ్ ఇన్చార్జి సిస్టర్ సౌజన్య శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దంపతులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ సుహాసిని,తదితరులు పాల్గొన్నారు.

## నీకు నేను రక్ష...నాకు నువ్వు రక్ష

**వివేకానంద యోగ సమితి ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు..**



**రాజేంద్రనగర్,ఆగస్టు 09 (సూర్యరేఖ)** అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం వివేకానంద యోగ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.రాఖి పౌర్ణమి సందర్భంగా వివేకానంద యోగ సమితి గురువులు భద్రయ్య సమక్షంలో మహిళలు యోగ నిర్వాహకులకు రాఖీ కట్టి,స్వీట్స్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యోగ గురువులు భద్రయ్య మాట్లాడుతూ...పుట్టింటి నుంచి మెట్టినింటికి వెళ్లిన అక్క,చెల్లెల్లు, తమ అన్న,తమ్ముళ్లకు అనుబంధానికి ప్రతీకగా ఈ రాకి పౌర్ణమి అని అన్నారు.రాఖీ బంధం అంటే తన సోదరుడికి సోదరి రక్షగా ఉంటుందని,అలాగే తన సోదరికి సోదరుడు రక్షగా ఉంటాడని,ఈ సర్వ జగత్తుకు ఆ శ్రీరామ రక్షగా ఉంటారని తెలిపారు.

## మైలార్ దేవ్ పల్లి లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు మల్లన్న ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి సహకరించాలి..

**తోకల శ్రీనివాస్ రెడ్డిని కలిసి కోరిన కాలనీవాసులు**





**రాజేంద్రనగర్,ఆగస్టు09(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ మల్లన్న ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి సహకరించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిని బోర్డు సభ్యులు కోరారు.శనివారం ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేనందున,రోడ్డు విస్తరణతో పాటు రోడ్డు కూడా లేక,ఎన్నో సంవత్సరాల క్రితం ఉన్న స్తంభాలకు వైరింగ్ కూడా వేయలేదని కార్పొరేటర్ దృష్టికి తీసుకొని వస్తే సానుకూలంగా స్పందించన ఆయన త్వరలో సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని బస్తీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్ పద్మనాథ్, సాయిరెడ్డి,కిట్టు,నరేష్,రాకేష్,బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మందమర్రి,ఆగస్టు09(సూర్యరేఖ)** జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే బి-1క్యాంప్ కార్యాలయంలో శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ ఆవిర్భావ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ...రాష్ట్ర రాజకీయాల్లో యూత్‌కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకం అన్నారు. 1960 ఆగస్టు 9న యువజన కాంగ్రెస్ ఆవిర్భ వించిందని నాటి నుండి నేటివరకు యువ నాయకులు సమాజాభి వృద్ధిలో దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నార న్నారు. నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్ మాట్లాడుతూ. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కీలక పాత్ర పోషించి యువ నాయకుడు గడ్డం వంశీ పార్లమెంట్ సభ్యుడుగా విజయం సాధించడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ముందుండి పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్,మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బియ్యపు రవికిరణ్,లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జావీద్ ఖాన్ చిప్పకుర్తి శశిధర్,బియ్యపు రవికిరణ్,ఒజ్జ గణేష్ సురేందర్,తౌసిఫ్,సాయి కిరణ్ మహేష్, సతీష్ చింటూ,సాజన్,తరుణ్ వేణు రాజేష్ వెంకటేష్ యాసిన్ మణిదీప్ విజయ్ సోహెల్,బన్నీ,యువ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీభక్త మార్కండేయ శివాలయం 42వ సంవత్సర పూజ కార్యక్రమం





**ఉప్పల్,ఆగస్టు09(సూర్యరేఖ)** రామంతపూర్ ఇందిరానగర్ లోని పద్మశాలి సంఘం భవనంలో రామంతపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గాయత్రి యజ్ఞం, యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట రావు రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, అడ్వకేట్ మాచర్ల రంగయ్య,లు పాల్గొని భక్త మార్కండేయ ఆశీస్సులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో రామంతపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి శిరీషాల విజయ ప్రకాష్,కోశాధికారి కొంగరి బాలచంద్రయ్య,ఉపాధ్యక్షులు ఏలే రమేష్,సంగిశెట్టి యాదగిరి సహాయ కార్యదర్శి రాపోలుశేఖర్, సంయుక్త కార్యదర్శి గజం మురళి సహాయ కోశాధికారి దునుక మురళి,కార్య నిర్వాహసభ్యులు సంఘం వేణుమున గపాటి నరసింహ ఉలు గొండ నారాయణదాసు పండాలన ర్సింలు గాడి పల్లి లక్ష్మీనా రాయణ,గంజి సురేష్, మిరియాల సందీప్, సలహాదారులు పీవీ రాంనర్సయ్య,గుండ్ల రవీందర్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి,వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం చింతల సత్యనారాయణ, శేషయ్య చిక్క సత్యనారాయణ,భక్త మార్కండేయ శివాలయం చైర్మన్ జన్ను వెంకటయ్య, వైస్ చైర్మన్ వర్కల పెంటయ్య సకినాల కృష్ణరాపోలు రాములు తిరందాసు వెంకటేష్,గుర్రం అంబయ్య మరియు కుల బాంధవులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. శనివారం అన్నదాత బొమ్మ కేశవులు దంపతులు నిర్వహించడం జరిగింది.

# అనుబంధాలకు ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు




**కొల్చారం,ఆగస్టు09(సూర్య రేఖ):** పవిత్రమైన అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిర్వహించు పండుగ రక్షా బంధన్,తో బుట్టువులకు పవిత్రమైన పండుగ. శనివారం రక్షాబంధన్ పండుగను పట్టణం,మండలంలో ప్రజలు ఎంతో అనురాగ,ఆప్యాయతలు నడుమ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరునికి రక్ష (రాఖీ)ని కట్టి తమ అనుబంధాన్ని చాటారు. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తుగా ప్రతి ఏటా శ్రావణ పౌర్ణమి రోజున రక్షాబంధన్ (రాఖీ పండుగ) సోదరీ సోదరీమణులు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. సోదర సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది. రాఖీ అంటే రక్షణ అని,సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి,జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తూ సోదరుని చేతికి రాఖీని కడతారు. మార్కెట్లో పండుగ శోభ...రాఖీ పండుగ నేపథ్యంలో నగరంలోని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రాఖీల విక్రయ దుకాణాల్లో రకరకాల రాఖీల విక్రయాలతో జోరందుకున్నాయి. గత మూడు రోజులుగా స్టాల్స్ పెట్టి,రాఖీలు విక్రమిస్తున్నారు. మార్కెట్లో వివిధ ధరల్లో పలు రకాల రాఖీలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. శ్రావణ శుక్రవారం రెండో శనివారం కలిసిరావడం పాఠశాలలు కళాశాలలకు వరుసగా మూడు రోజులు సెలవు కావడంతో నగరంలో మార్కెట్ కూడళ్లు కిక్కిరిసిపోయాయి. దీంతో పండుగ శోభ సంతరించుకుంది.

## రక్త సంబంధాలను దూరం చేసుకోకండి..రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకోండి..



**అందోల్,ఆగస్టు09(సూర్యరేఖ)** తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు రక్త సంబంధాలను దూరం చేసుకోకండి..రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకోండిని సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి బాబురావు తెలిపారు. అన్న,చెల్లెల్ల బంధం,అక్కా,తమ్ముళ్ళ అనుబంధం,ఈ సృష్టిలో పవిత్రమైనది. ప్రపంచంలో దేనితో పోల్చలేనిది. కాలం మారుతున్నా కొద్దీ మానవ వీలువలు మంటకలుస్తున్నాయి. డబ్బు కోసం ఆస్తుల కోసం తొడబుట్టిన అక్క,చెల్లలను దూరం చేసుకుంటున్నారు. క్షనిక ఆవేశంలో అన్న కొట్టిండని, తమ్ముడు తిట్టిండని అ ఇంటి ఆడబిడ్డలు అలిగిపోయి శాశ్వతంగా కుటుంబాలకు దూరంగా, బ్రతుకుతున్నారు. ఈ రాఖీట్ల పున్నానికన్నా అక్క, చెల్లమ్మల మనసు మార్చుకొని..అన్న చేతికి రాఖి కట్టెందుకు,తమ్ముడు మీద ప్రేమ చూపెందుకు అక్కచెల్లలు వస్తారని ఆశిద్దాం. బంధాలు బంధుత్వాలు బలంగా ఉంటేనే భావితరాలు మనల్ని గుర్తుంచుకుంటాయి..పవిత్రమైన అన్న,చెల్లల్ల అనురాగం అక్క తమ్ముళ్ల మమకారమే ఈ రక్ష బంధన్ అన్నారు.

## రాజేంద్రనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా పి.రవీందంర్



**రాజేంద్రనగర్,ఆగస్టు09(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షునిగా పి.రవీందర్(చిన్న) ఏకగ్రీవంగా నియమితులైనారు. శుక్రవారం సాయంత్రం రాజేంద్రనగర్ లోని నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో అధ్యక్షులు వేముల వెంకటేశ్,ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేశ్ బస్తీ పెద్దలు కనకమామిడి జంగయ్య,డాక్టర్ వి.శ్రీరాములు, ఎస్.జగదీశ్వర్ బి.పద్మారావు,ఎం.ఎ.నయీమ్,పి. ఈశ్వర్,పి.కిష్టయ్య,యూత్ క్లబ్ గణేశ్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు ఈ.శ్రీకాంత్,క్లబ్ ప్రతినిధులు ఎస్.గంగాధర్,ఎం.శ్రీనివాస్, పి.జంగయ్య,ల సమక్షంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా డి.నర్సింహ్మారాజు నియమితులైనారు. ఉపాధ్యక్షులుగా వి.మహేశ్, ఎం.శ్రీకాంత్,కోశాధికారిగా బి.రవికిరణ్,ఉప కోశాధికారిగా ఎం.విజేష్,సంయుక్త కార్యదర్శులుగా వి.లక్ష్మణ్ దాస్ ఎం.కార్తీక్ సాంస్క్రతిక కార్యదర్శులుగా ఎస్.శ్రావణ్,టి.సుశీల్ కుమార్. కార్యనిర్వాహక కార్యదర్శులుగా సాయిసుదీప్, జి.రాకేశ్ ఎం.సురేందర్ (చింటు),భజన ఇంచార్జీగా బి.రాజేందర్ నియమితులైనారు.

## ఘనంగా రాఖీ వేడుకలు..

రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,కు రాఖీ కట్టిన వీణ సేవక్,గడిల పద్మావతి,లు



**రాజేంద్రనగర్,ఆగస్టు09(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు ఆనందోత్సాహాలతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. సోదర ప్రేమను ఆకాంక్షిస్తూ వేడుకలు జరుపుకున్నారు..రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందించారు. రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ నివాసంలో ఉదయం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు వీణ సేవక్,రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిల పద్మావతి,లువచ్చి రాఖీలు కట్టి మంగళహారతి ఇచ్చి ఆశీర్వదించారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు





ముదిరాజ్ సంఘం నాయకులు

**అందోల్,ఆగస్టు09(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకొల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సాయన్న జయంతి సందర్బంగా భారీ ఊరేగింపు పురవీధుల గుండ అంగరంగ వైభావంగా పండుగ నిర్వహించారు. అనంతరం కంకొల్ లో జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామంలోని ముదిరాజ్ సంఘం నాయకులు వివిధ మండలాల నాయకులు గ్రామస్తులు కలిసి ఊరేగింపుగా పండుగ సాయన్న జెండాను తీసుకువచ్చి గ్రామ సమీపంలో గల చౌరస్తాలో జెండా ఆవిష్కరించి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది సభలో పండుగ సాయన్న విగ్రహం జహీరాబాద్ కు చెందిన సంగప్ప ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి విగ్రహం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జహీరాబాద్ సదాశివపేట మునిపల్లి జరసంఘం మండలాల ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ...పండుగ సాయన్న 18వ శతాబ్దానికి చివర్లో జన్మించినాడని ప్రజా వీరుడు తెలంగాణ సుపరిచితుడు పాలమూరు బిడ్డ 38 సంవత్సరాల మధ్య హత్యచేయడం జరిగిందన్నారు. అతని గురించి ఎంత చెప్పినా తక్కువేనని,అదేవిధంగా అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలవడానికి జోగిపేటలో ముదిరాజ్ నాయకులు ఓట్లు వేసి గెలిపించుకోవడం జరిగిందని ముదిరాజ్ సంఘం జహీరాబాద్ అధ్యక్షులు న్యాయవాది శంకర్ తెలిపారు.అందోల్ నియోజక వర్గంలో నిరుపేదలైన ముదిరాజులకు ప్రతి మండలానికి ఒక ముదిరాజ్ భవనంకు దామోదర్ రాజనర్సింహ్ స్థలాలను కేటాయించడం జరిగిందని కొనియాడారు గత ప్రభుత్వంలో జహీరాబాద్ లో ఎకరం భూమి ఒక కోటి రూపాయలు ముదిరాజ్ భవనానికి ఇప్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం మారడంతో వాటిని మళ్లీ తిరిగి తీసుకోవడం జరిగిందన్నారు.ఇచ్చి తీసుకోవటం ముదిరాజ్ లను కించపర్చటమే అన్నారు. ప్రభుత్వం తిరిగి భవన నిర్మాణానికి నిధులు కేటాయించి ఇచ్చిన స్థలానికి ప్రభుత్వం ద్వారా అన్ని రకాల అనుమతులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభు ముదిరాజ్ కన్నబోయిని శివకుమార్,జిల్లా ముదిరాజ్ సంఘం కార్యదర్శి రఘుముదిరాజ్ సదాశివపేట శ్రీనుకోహిర్ మల్లేశం మొగుడంపల్లి మల్లేశం జహీరాబాద్ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి విట్టల్ రమేష్,వీరిశెట్టి సంగప్ప మల్లికార్జున్ పల్లి ముదిరాజ్ నాయకులు రాజు ఎస్.ఎస్ ఛానల్ చైర్మన్ నరసింహులు,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ పేడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్నలిస్ట్ శేఖర్ ముదిరాజ్, నాగ్వర్ తాజా మాజీ సర్పంచ్ పాండు ముదిరాజ్, తదితర మండలాల గ్రామాల ముదిరాజ్ బంధువులు,పెద్దలు యువకులు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ప్రమాదంలో సింగూరు రిజర్వాయర్



**హైదరాబాద్ :** హైదరాబాద్‌కు తాగునీరు అందించే సింగూరు రిజర్వాయర్ ప్రమాదంలో పడింది. డ్యామ్ పైభాగంలో రాతి కట్టడం దెబ్బతినడంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ హెచ్చరించింది. మరమ్మతులు చేయకపోతే డ్యాం తెగిపోయే ప్రమాదం ఉందని, దిగువన ఉన్న బ్యారేజీలు కూడా దెబ్బతినే అవకాశం ఉందని కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పిట్టగోడకు చీలిక ఏర్పడిందని.. ఒకవైపు గోడ వంగిందని ప్యానెల్ వివరించింది. కట్ట పునాదిని వెంటనే గ్రౌటింగ్ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. ఆ వివరాలు.. రాజధాని హైదరాబాద్ నగరానికి తాగు నీరు.. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు తాగు, సాగు నీరు అందించే సింగూరు రిజర్వాయర్ ప్రమాదంలో పడింది. ఆనకట్టకు వెంటనే మరమ్మతులు చేయకపోతే ఏ క్షణమైనా డ్యాం తెగిపోయే ప్రమాదం ఉందని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ హెచ్చరికలు జారీ చేసింది. డ్యామ్ పైభాగంలో రాతి కట్టడం దెబ్బతిన్నదని.. దీనికి వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్యానెల్ సూచించింది. పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.1976లో సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూరులో సింగూరు రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభించారు. దీని సామర్థ్యం 29.91 టీఎంసీలు. 1989లో ఈ ఆనకట్ట నిర్మాణం పూర్తయింది. హైదరాబాద్ తాగునీటి కోసం దీని నుంచి 6.96 టీఎంసీలు కేటాయించారు. అలానే డ్యాం పరిసర ప్రాంతాల్లో సాగునీటి అవసరాలు తీర్చడానికి, మంజీరా నదిలో పూడికను తగ్గించడానికి ఈ ప్రాజెక్టును నిర్మించారు.డ్యామ్ రిహాబిలిటేషన్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు (డీఆర్ఐపీ) కింద సింగూరు ప్రాజెక్టు ఉంది. ఇదిలా ఉంటే చైర్మన్ అశోక్‌కుమార్ గంజు సారథ్యంలో ఆనకట్ట భద్రత సమీక్షా కమిటీ జూన్ 23న డ్యామ్‌ను పరిశీలించింది. ప్రాజెక్టు పరిస్థితిని వివరిస్తూ, వెంటనే చేపట్టాల్సిన మరమ్మతు పనులను తెలియజేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది.వాస్తవానికి సింగూరు రిజర్వాయర్ డిజైన్ ప్రకారం దీనిలో 517.8 మీటర్ల వరకు నీటిని నిల్వ చేయాలి. కానీ మిషన్ భగీరథ అవసరాల కోసం 520.50 మీటర్ల వరకు నీరు నిల్వ చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు 2017 అక్టోబరు 30న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే అప్పటి నుంచి కూడా సింగూరు రిజర్వాయర్‌లో అనుమతించిన 520 మీటర్లకు మించి.. 522 మీటర్ల కన్నా ఎక్కువగానే నీటిని నిల్వ చేస్తున్నారని కమిటీ గుర్తించింది. దీనివల్లే జలాశయం దెబ్బతిన్నదని తేల్చింది. కట్ట దెబ్బతినడమే కాకుండా మరమ్మతులకు అవకాశం లేకుండా పోయిందని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో వెల్లడించింది.దెబ్బతిన్న రాతి కట్టడాన్ని వెంటనే సరిచేయకపోతే ఆనకట్టుకు ఏ క్షణంలోనైనా గండి పడే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించింది. ఒకవేళ అలా జరిగితే, దిగువన ఉన్న మంజీరా బ్యారేజీ, నిజాంసాగర్‌తోపాటు చెక్‌డ్యామ్‌లు కూడా దెబ్బ తింటాయని పేర్కొంది. ఆనకట్టకు రక్షణగా ఉన్న పిట్టగోడకు నిలువునా చీలిక వచ్చిందని, ఒకవైపు గోడ వంగి ఉందని వివరించింది. కట్ట పునాదిని వెంటనే గ్రౌటింగ్ చేయాలని అభిప్రాయపడింది.ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి.. వర్షాకాలం అయిపోగానే మరమ్మతులు చేపట్టాలని కమిటీ సూచించింది. కట్ట మరమ్మతులకు అవసరమైన నిధులు డ్రిప్ నుంచి రాకపోవచ్చని, రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని తెలిపింది.ఖ

# కవిత దారెటు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ లీక్ వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. కేసీఆర్ చుట్టు దెయ్యాలు ఉన్నాయంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు? హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. లేఖను లీక్ చేసిన వారి పేర్లను బయటిపెట్టాలని? పార్టీని ప్రక్షాళన చేయాలంటూ కూడా కామెంట్స్ చేస్తున్నారు. ఇదే సమయంలో పార్టీకి దూరంగా ఉంటున్న కవిత?. జాగృతి సంస్థ పేరుతో యాక్టివ్ గా కార్యక్రమాలు చేపడుతున్నారువరంగల్ సభ తర్వాత కవిత? పార్టీ అధినేత కేసీఆర్ కు రహస్య లేఖ రాశారు. అయితే ఈ లేఖ బయటికొచ్చింది. ఈ విషయాన్ని కవిత తీవ్రంగా పరిగణించారు. పార్టీలోని కొంత మంది కోవర్టులు?లేఖను బయటపెట్టారని ఆరోపించారు. కేసీఆర్ దేవుడని.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. అప్పట్నుంచి ఆమె పార్టీ కార్యాలయానికి కాదు.. వ్యవహారాలకు కూడా దూరంగా ఉంటున్నారు.లేఖ లీక్ తర్వాత? పార్టీపై కూడా కవిత కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. అప్పటి నుంచి ఆ దెయ్యాలు ఎవరు అంటూ కవితను అడుగుతుండగా?. సమయం వచ్చినప్పుడు బయటపెడతానంటూ ఆమె దాటవేస్తూ వచ్చారు. కట్ చేస్తే?.ఆమె పూర్తిగా పార్టీకి దూరంగా ఉంటూ కార్యక్రమాలు చేస్తున్నారు. జిల్లాల వారీగా పర్యటిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నేతలు ఎక్కడ కూడా పాల్గొనటం లేదు. కేవలం జాగృతి కార్యకర్తలు, అనుచరులు మాత్రమే ముందు వరుసలో ఉంటున్నా?.కవిత గత కొంతకాలంగా బీసీల అజెండాతోనే ముందుకెళ్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా జాగృతి కమిటీలను కూడా బలపేతం చేస్తున్నారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ ను కూడా స్వాగతించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు కూడా తన దారికే వస్తారంటూ కామెంట్స్ చేశారు. తాజాగా ఇందిరాపార్క్ వద్ద దీక్షను కూడా చేపట్టారు. బీసీల రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు.ఇక ఇటీవలే పార్టీకి చెందిన సీనియర్ నేత జగదీశ్ రెడ్డిపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. లిల్లీపుట్ అంటూ ఎద్దేవా చేశారు. నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేసిన వ్యక్తి అంటూ మాట్లాడారు. కేసీఆర్ లేకుంటే జగదీశ్ రెడ్డి ఎక్కడ ఉండే వారిని ప్రశ్నించారు.అంతేకాకుండా రంగారెడ్డి జిల్లాకు చెందిన మరో యువ నాయకుడిని ఉద్దేశిస్తూ కూడా కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కూడా సీరియస్ గానే ఉంది. సీనియర్ నేత అయిన జగదీశ్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.మొత్తంగా బీఆర్ఎస్ కు దూరంగా ఉంటున్న కవిత?. జాగృతి జెండాతోనే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో ఆఫీస్ ప్రారంభించిన కవిత? రాబోయే రోజుల్లో సంస్థను మరింత బలోపేతం చేస్తారని తెలుస్తోంది. అయితే ఆమె కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో కూడా ఉన్నారన్న విశ్లేషణలు, అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

## బెల్లంపల్లిలో భారీ వర్షం కారణంగా కూలిన ఇల్లు నిరాశ్రయులైన కుటుంబం

అధికారులు,ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని వేడుకోలు





**బెల్లంపల్లి,ఆగస్టు09 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియా 12వ వార్డు రోడ్ నెంబర్-7లో గత కొన్ని సంవత్సరాల నుంచి నివసిస్తున్న బొద్దున సతీష్ కుటుంబం ఉంటున్న గూణపెంకుటిల్లు ఇంటి గోడ శనివారం కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. ఎటువంటి నిలువ నీడలేని పరిస్థితిలోవారి కుటుంబ సభ్యులు నిస్సహాయ స్థితిలో ఉన్నామని వాపోయారు. వెంటనే పరిస్థితిని తెలుసుకొని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్,ఘటన స్థలానికి చేరుకొని ఎమ్మార్వోకి సమాచారం అందించారు.అనంతరం ఎమ్మార్వో మండల ఆఫీస్ నుండి ఆర్ఐని సోమవారం పంపించి పంచినామా చేయిస్తామని నెల్లి రమేష్ కి సమాచారం ఇచ్చారు.అనంతరం బాధితులు మాట్లాడారు.ఎటువంటి ఆదాయం లేని పరిస్థితుల్లో ఉన్నాము.కొన్ని సంవత్సరముల నుండి ఆటో డ్రైవర్ గా జీవనోపాధి చేసుకుంటూ బ్రతుకుతున్న సమయంలో ఇలాంటి దుర్ఘటన జరిగింది.కావున ప్రభుత్వం ద్వారా తమపై దయతలచి తగిన నష్టపరిహారం ఇప్పించగలరని కోరారు.ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని ప్రభుత్వ అధికారులను కోరుకుంటున్నారు.

## ఆత్మీయ అనురాగాల సంబరాలతో రాఖీ పండుగ

తో బుట్టువులకు ప్రేమానురాగాలతో రాఖీలు కట్టిన ఆడపడుచులు,,
రెండు రోజుల రాఖీలు,పూలు,పండ్లు స్వీట్లతో కోలాహలం



**రామాయంపేట,ఆగస్టు09(సూర్య రేఖ)** ప్రపంచంలో ఎన్నో రకాల బంధాలు ప్రేమలు ఒక జీవితో మరొక జీవికి ముడి వేయపడతాయని అనుభవాల శాస్త్రాలు తెలుపుతాయి.తల్లి తండ్రి ప్రేయసి ప్రేమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉంటుంది.ప్రపంచంలో కొనలేనిది తల్లి ప్రేమ అయితే తల్లికి మరో రూపంగా తోబుట్టువైన చెల్లెలి అనురాగం విడదీయరానిదిగా ఉంటుంది.చెల్లెలిని వేరే ఇంటికి పెళ్లి చేసి పంపించిన ఆమె బంధాలు తల్లిదండ్రులతో కన్నా అన్నదమ్ములతోనే తరతరాలుగా ఉంటుందని అన్నాచెల్లెల ఆత్మీయ బంధం దానికి ప్రతిరూపంగా రాఖీ బంధన్ పండుగ.తెలంగాణ ప్రాంతంలో ఎంతో అనురాగంతో కొనసాగుతుంది. రామాయంపేట పట్టణంలో మండల పరిధిలోని కాకుండా ఇతర మండలాల నుండి కూడా పెద్ద ఎత్తున ఆడపడుచులు రాఖీలు కొనుగోలు కాకుండా పూలు పండ్లు మిఠాయిలు రామాయంపేట 44వ రహదారి కోలాహలంగా మారింది.రాకి దుకాణంలో కొనుగోలు జరిగాయి.ఇదే కాకుండా శనివారం ఉదయం నుంచి ప్రతి ఇంటి నుంచి ఆడపడుచులు తమ తోబుట్టువులు కొన్ని వందల మైళ్ళ దూరంలో ఉన్న చిన్నపిల్లలను చంకలో వేసుకొని వారికోసం పండ్లు,స్వీట్లు,రాఖీలు తీసుకొని బస్సుల్లో ఆటల్లో తమ సహాయకుల బైకులపై వెళ్లి ఎంతో ఆత్మీయత అనురాగం ప్రేమానురాగాలతో తమ అన్నదమ్ములకు మంగళారతులు ఇవ్వడం జరిగింది.తమ అన్నదమ్ములు ఇచ్చే నా కానుకల కన్నా వారి శ్రేయస్సు కోరి తమ బంధం తరతరాలుగా ఇలా ఉండాలని ఆడపడుచుల ఈ అద్భుత కార్యక్రమం రాఖీ బంధన్.

# వర్షపు నీటిని భూమిలో ఇంకిద్దాం






**భూగర్భజలాలను పెంపొందిద్దాం.!**
**ఇక ప్రజా స్థలాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలకు చర్యలు..**
**వర్షపు నీటి సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం..**
**జీఐఎస్ అనుసంధానంతో డ్యాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షణ..**
**వచ్చే వారంలో ప్రారంభం కానున్న 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ..**
**జలమండలి ఇంకుడు గుంతల జలయజ్ఞం-2025**

**తెలంగాణ బ్యూరో,ఆగస్టు09(సూర్యరేఖ)**మహా హైదరాబాద్‌లో 'వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేద్దాం..భూగర్భజలాలను పెంపొందిద్దాం' అనే నినాదంతో 'ఇంకుడు గుంతల జలయజ్ఞం 2025'కు జలమండలి సిద్దమైంది.ఇప్పటికే అమలు చేస్తున్న 90 రోజుల ఇంటింటా ఇంకుడు గుంత' కార్యక్రమంలో భాగంగా 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది.నగరంలో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదవుతున్నా. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న నివాస,వాణిజ్య సముదాయలతోపాటు ఖాళీ స్థలాలు,బహిరంగ ప్రదేశాలన్నింటిని కాంక్రీట్‌తో కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేక భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి.ఫలితంగా తాగు నీటి కంటే నిత్యావసరాల నీటికోసం ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోంది.నగర తాగు నీటి అవసరాల కోసం జలాలను సుదూర ప్రాంతాల జలాశయాల నుంచి తరలించి శుద్ధి చేసి సరఫరా చేస్తుందుకు కోట్లాది రూపాయలు ఖర్చు అవుతుండగా..నగరంలో కురుస్తున్న వర్షపు మిలియన్ కొద్ది చుక్కలు వరద ప్రవాహంగా మారి మురుగు నాలల్లో వృధాగా కలిసి పోతుండడాన్ని జలమండలి త్రీవంగా పరిగణించింది.భూగర్భ జలాలను పెంచితే సీజన్‌తో సంబంధం లేకుండా నిత్యావసరాల కోసం సరఫరా చేసే ట్యాంకర్ తాకిడి తగ్గుతుందని జలమండలి భావిస్తోది.నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసేందుకు భూగర్భజలాల పెంపు లక్ష్యంగా వచ్చే వారం నుంచి సెప్టెంబర్ 30 వరకు నాలుగు రకాల 'గ్రౌండ్‌వాటర్ రిచార్జీ' ప్రణాళిక అమలుకు సిద్దమైంది.ఇప్పటికే జలమండలి ఎండీ.ఆశోక్ రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా డివిజన్ జీఎం నుంచి మేనేజర్ల వరకు జారీ క్షేత్ర స్థాయిలో రంగంలోకి దిగేవిధంగా ఆదేశాలు జారీ చేశారు.రోజువారిగా ఇంకుడు గుంతల పురోగతిని జీఓఎస్ ట్యాంగింగ్ ద్వారా మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసే విధంగా చర్యలకు ఉపక్రమించారు.

**ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత..**

వర్షపు నీటి సంరక్షణలో భాగంగా 300 చదరపు మీటర్ల గల ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా ప్రాంగణంలో ఇంకుడుగుంత తప్పని సరి చేస్తూ జలమండలి చర్యలు చేపట్టింది.పాత,కొత్త నివాస,వాణిజ్య సముదాయాలపై దృష్టి సారించింది.నల్లా కనెక్షన్ క్యాన్ నెంబర్ ఆధారంగా సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా20 కంటే ఎక్కువ ట్యాంకర్లను బుక్ చేసుకునే ప్రాంగణాలను గుర్తించింది. ఇప్పటికే సుమారు 42,784 క్యాన్ నెంబర్లను గుర్తించి 40,209 నివాససముదాయలపై సర్వే నిర్వహించగా,కేవలం 22,825 నివాసాల్లోనే ఇంకుడు గంతలు ఉన్నట్లు,17,384 నివాసాల్లో ఇంకుడు గుంతలు లేనట్లు బహిర్గతమైంది.దీంతో ఇప్పటివరకు16,196 గృహాలకు నోటీసులు చేసి ఇంకుండు గుంత తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేవిధంగా చర్యలు చేపట్టింది.ప్రాంగణంలో కాలానుగుణంగా ఒకే ఒక బోర్ బావి పనిచేస్తుంటే ఇంజెక్షన్ బావి కోసం 60 మీటర్లు లేదా 200 లోతు వరకు భూమి మట్టానికి దిగువన డ్రిల్లింగ్‌కి కొత్త బోర్ బావి ఏర్పాటు చేసుకునే విధంగా సిఫార్సు చేయాలని నిర్ణయించింది.

**ప్రజా స్థలాల్లో ఇంకుడుగుంత..**

భూగర్భజలాల పెంపు కోసం ప్రజా స్థలాలో ఇంకుడు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ప్రజా స్థలాలు,కాలనీలు,ప్రభుత్వ సముదాయాలు,విద్యా సంస్థలు రోడ్డు పక్కన గల నివాస,వాణిజ్య సముదాయల రూఫ్ టాప్ నుండి కిందికి పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సంరక్షణ కోసం ప్రజా ఇంకుడు గుంతల ఏర్పాటుకు సిద్దమైంది. ఇప్పటికే జలమండలి బృందాలు ఎన్జీవోల సహకారంతో సర్వే ద్వారా ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలని ప్రాంతాలు గురిస్తోంది.ఇందు కోసం డివిజన్‌కు నిర్ధేశించిన సంఖ్యను నిర్ధారించి మొత్తం సుమారు 16 వేల వరకు ప్రజా ఇంకుడు గుంతలా ఏర్పాటు చేయాలని లక్ష్యాన్ని పెట్టుకుంది.

**హార్వెస్టింగ్ పిట్స్‌గా హ్యాండ్ పంప్స్..**

నిరుపయోగంలో ఉన్న బోరు బావులను హార్వెస్టింగ్ పిట్‌లతో ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చాలని నిర్ణయించింది.ఇప్పటికే సుమారు 3,222 బోర్ వెల్స్‌లను జలమండలి గుర్తించింది.అందులో పవర్ బోర్‌వెల్స్ 1,045 ఉండగా,వాటిలో కోర్ సిటీ పరిధిలో 246,శివారు పరిధిలో 7,99 బోర్లు ఉన్నట్లు గుర్తించింది.హ్యాండ్ బోర్‌వెల్స్ 2,177 ఉండగా వాటిలో కోర్‌సిటీలో 1,665,శివార్లలో 1,557 బోర్లు ఉన్నాయి.మరిన్ని గుర్తింపు కోసం చర్యలు చేపట్టింది.

**కమ్యూనిటీ ఇంకుడు గుంత..**

అవుటర్ రింగ్ రోడ్ పరిధిలోని గెటెడ్ కమ్యూనిటీలు,బహు అంతస్తుల భవన సముదాయాల్లో 'కమ్యూనిటీ ఇంకుడు గంత' ఏర్పాటు చేసుకునే విధంగా ప్రత్యేక అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేయనుంది.ఓఆర్ఆర్ లోపల,అవతల గెటెడ్ కమ్యూనిటీలు,బహుళ అపార్ట్ మెంట్లను గుర్తించారు. అయా నివాస సముదాయలకు ఇంకుడు గుంతల ప్రాధాన్యం వాటి నిర్మాణ ఆవశ్యకతలపై అవగాహన కల్పిస్తారు.

**డ్యాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షణ..**

ప్రజా బహిరంగ స్దలాల్లో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను జీఐఎస్ మ్యాపింగ్‌తో డ్యాష్ బోర్డు ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించింది.ఇప్పటికే గుర్తించిన 'ప్రజా ఇంకుడు గుంత'ల ప్రాంతాలను జీయో ట్యాగ్ చేస్తారు.నిర్మాణం ముందు,నిర్మాణం తరువాత తీసిన ఫోటోలను అప్లోడ్ చేసే వీలుగా ఐటీ విభాగం ప్రత్యేక మొబైల్ యాప్ రూపకల్పన చేస్తోంది.ప్రజా ఇంకుడుగుంతల నిర్మాణం పురోగతిని తెలుసుకునే విధంగా మొబైల్ యాప్ అనుసంధానంతో ప్రత్యేకమైన డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసి పర్యవేక్షించనుంది

**ఇంకుడు గుంతల జలయజ్ఞంలో భాగస్వామ్యం అవసరం..**

అశోక్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్,జలమండలి

భూగర్భజలాల పెంపు కోసం ఇంకుడు గుంతల జలయజ్ఞం2025లో ప్రతి నివాస సముదాయలు తమ కర్తవ్యంగా భావించి భాగస్వామ్యం అవసరం.నగరంలో నెలను కాంక్రీట్ కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలో ఇంకే పరిస్థితి కనిపించడం లేదు.భూగర్భ జలాలు దిగవకు పడిపోయి పైకి చుక్క నీరు రావడం లేదు.వర్షపు నీటి సంరక్షణతోనే భూగర్భజలాలు పెంచవచ్చు.వృధాగా పోతున్న వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చెయ్యాలి.ప్రతి ఇంటింటా ఇంకుడు గుంతలు తప్పని సరి.దీంతో భూగర్భజలాలు పెరుగుతాయి.నిత్యావసర నీటి ఎద్దడి సమస్య తగ్గుతుంది.

# కాళేశ్వరం బాధ్యత నిర్మాణ సంస్థదే

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా భావించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీవ్రమైన లోపాలు, నిర్లక్ష్యం, ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నట్లు జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బారేజీల నిర్మాణంలో జరిగిన ప్లానింగ్, డిజైన్, నిర్మాణ సంబంధిత తప్పిదాలపై సుమారు 15 నెలల పాటు జరిపిన విచారణ అనంతరం ఆయన నివేదికను ఇటీవల సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం.. పనులపై ఎలాంటి బలమైన పర్యవేక్షణ లేకపోవడం, నాణ్యత నియంత్రణలో విఫలమయినట్లు.. నిర్మాణ సమయంలో అవకతవకలకు తావిచ్చే విధంగా నిర్వహణ సాగినట్లు తేలింది.ఘోష్ కమిషన్ ప్రధానంగా ఎల్‌అండ్‌టీ సంస్థపై తీవ్ర విమర్శలు చేసింది. మేడిగడ్డ బారేజ్‌లో 7వ బ్లాక్ పూర్తిగా దెబ్బతినడంతో, ఆ బ్లాక్ మరమ్మత్తు బాధ్యతను ఎల్‌అండ్‌టీనే భరిస్తుందని స్పష్టం చేసింది. తమ ఖర్చుతోనే దాన్ని పునరుద్ధరించాలని, అలాగే ఎల్‌అండ్‌టీకి ఎలాంటి పూర్తి ధృవపత్రాలు ఇవ్వకూడదని నివేదిక పేర్కొంది. ఇదే విధంగా అన్నారం, సుందిల్ల బారేజీలకు బాధ్యత వహించిన సంస్థలు కూడా డిఫెక్ట్ లైయబిలిటీ పీరియడ్‌లో తలెత్తిన లోపాలను తమ ఖర్చుతో పరిష్కరించాలని సూచించింది. కమిషన్ తన నివేదికలో వివిధ స్థాయుల్లో తలెత్తిన లోపాలను వెలుగులోకి తీసుకొచ్చారు. నిర్మాణాల్లో మౌలిక లోపాలు (బ్యారెజ్ పొడవు.. నది వెడల్పు విషయంలో) స్పష్టంగా ఉన్నాయని, ఇవి సాంకేతిక ప్రమా ణాలను, నిబంధనలను ఖచ్చితంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యారేజీలు పెర్మియబుల్ ఫౌండేషన్ మీద డిజైన్ చేశారని, వాటిని స్టోరేజ్ స్ట్రక్చర్డ్‌గా వాడారని కమిషన్ పేర్కొంది. మోడల్ స్టడీలు లేకుండానే డిజైన్‌లను ఆమోదించారని, పనులపై టెక్నికల్ రివ్యూ చేపట్టలేదని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రాజెక్టులో నాణ్యత నియంత్రణ పూర్తిగా అదుపుతప్పిన స్థాయిలో ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సెకంట్ పైల్స్ వంటి కీలక నిర్మాణ భాగాల్లో నాణ్యతా ప్రమాణాలు అనుసరించలేదని స్పష్టం చేశారు. పనుల అనంతరం ఎలాంటి నిర్వహణ జరగకపోవడం, ప్రీ-పోస్ట్ మాన్సూన్ తనిఖీలను పూర్తిగా విస్మరించడం, నిర్వహణ రిపోర్టులు లేకపోవడం? ఇవన్నీ ప్రొటోకాల్‌ను ధిక్కరించడమే అని కమిషన్ అభిప్రాయప డింది. ప్రాజెక్ట్ వ్యయం కూడా అంచనాలను మించి మూడు రెట్లు పెరిగింది. ప్రారంభంలో రూ. 38,500 కోట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్.. చివరకు రూ. 1,10,248.48 కోట్ల ఖర్చుతో ముగిసింది. ఇది 186 శాతం అధిక వ్యయంగా నమోదైంది. ప్లానింగ్ దశలో నుంచి ఆర్థిక నియంత్రణ పాటిస్తే.. పరిస్థితి ఇంత ఇబ్బందికరంగా మారేది కాదని ఘోష్ తెలిపారు. పలు పనులు పూర్తి కాకముందే ఆయా కంపెనీలకు పూర్తయినట్టు ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, ఇది సిస్టమటిక్ ఫెయిల్యూర్‌గా రిపోర్ట్ ఇచ్చారు.ఇతర అంశాల్లో, ప్రాజెక్ట్‌కు సంబంధించి ఉన్న సీనియర్ ఇంజినీర్లు సీ మురళీధర్, బీ హరిరామ్, ఏ నరేందర్ రెడ్డి, టి శ్రీనివాస్, ఓంకార్ సింగ్‌లు కమిషన్ ముందు తప్పుల సమాచారం ఇచ్చినట్టు తేలింది. కొంతమంది నిజాలను దాచారని, కొంత మంది తప్పుడు వివరాలతో కమిషన్‌ను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారని నివేదికలో పేర్కొనడం గమనార్హం.

## రైతు భీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి..



**రామాయంపేట, ఆగస్టు09(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణం ,మండల రైతులు రైతు భీమా పథకం క్రింద రూ.5 లక్షల ఉచిత భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని శనివారం మండల వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు.ఇంతకు ముందు రైతు భీమా చేసుకున్న రైతులు ఎవరైనా నామినీలు మార్చాలనుకుంటే మార్చుకోవచ్చని పేర్కొన్నారు.రైతు భీమాకు కావలసిన పత్రాలు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డ్ జిరాక్స్ నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ రైతు భీమా దరఖాస్తు ఫారంపైన తెలిపిన పత్రాలు తీసుకొని మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి ఈ నెల 13 వరకు స్వయంగా రైతులు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని,లేనిచో దరఖాస్తులు తీసుకోబడవని తెలిపారు.ఈ అవకాశాన్ని పట్టణ,మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియపరచారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు..



**రామాయంపేట,ఆగస్టు09(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణ ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అశోక్ సింఘాల్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాంత అధికారి రామన్న హాజరయ్యారు.ఈ సందర్బంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..భారతదేశంలో సోదరులు,సోదరీమణుల మధ్య బంధాన్ని సూచించే ఒక ముఖ్యమైన పండుగ రాఖీ పౌర్ణమి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కూడా ఈ పండుగను ప్రతి ఏటా జరుపుకుంటుందన్నారు.ఇందులో రక్షాబంధన్ సామాజిక ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే ఒక ముఖ్యమైన కార్యక్రమంగా భావించడం జరుగుతుందన్నారు.రక్షా బంధన్ ను సామాజిక ఐక్యత సోదరభావాన్ని పెంపొందించడానికి ఒక సాధనంగా భావిస్తుందన్నారు.రక్షా బంధన్ సందర్భంగా సమీప ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్ ఈ ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు.ఇక్కడ స్వయంసేవకులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటారన్నారు.ఆ ఒకరికొకరు రాఖీలు రక్షా బంధన్ కేవలం అన్నదమ్ముల మధ్య బంధాన్ని జరుపుకోవడమే కాకుండా కుటుంబ విలువలను పటిష్టం చేస్తుందన్నారు.ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు ఒకరికొకరు రాఖీలు కట్టుకోవడం ద్వారా ఐక్యతను చాటుకున్నారన్నారు. ప్రతినిధులతో రక్షా బంధన్ ను జరుపుకోవడం ఇది ప్రపంచవ్యాప్తంగా సోదరభావాన్ని ప్రోత్సహించడానికి ఒక ప్రయత్నమని తెలిపిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణనాధుడికి విశ్వశఆంతి

**హైదరాబాద్ :** భాగ్యనగరంలో ఏటా అంగరంగ వైభవంగా జరిగే గణేష్ ఉత్సవాలకు కేంద్ర బిందువైన ఖైరతాబాద్ గణపతి మరోసారి భక్తులను దీవించడానికి సిద్ధమవుతున్నాడు. ఈఏడాది ఇక్కడ 71వ సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని 69 అడుగుల భారీ విగ్రహం దర్శనం ఇవ్వనున్నారు.ఈ ఏడాది విగ్రహానికి 'విశ్వశాంతి' అని పేరు పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని పెంపొందించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. విగ్రహం తయారీ పనులు జూన్ 6న సర్వ ఏకాదశి సందర్భంగా మొదలయ్యాయి. ఆగస్టు 25 నాటికి పనులు పూర్తవుతాయని కమిటీ అంచనా వేస్తోంది. ఇప్పటివరకు 50%కి పైగా పనులు పూర్తయ్యాయని హైదరాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్ రాజ్ తెలిపారు.ఈసారి ఖైరతాబాద్ గణపతి విగ్రహం పూర్తిగా మట్టితో తయారవుతోంది. గత కొన్ని సంవత్సరాల మాదిరిగానే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (ఖూఖ)ను పూర్తిగా పక్కన పెట్టారు. గుజరాత్ నుంచి తెప్పించిన మట్టి, జనపనార పొడి, గడ్డి, ఇసుక వంటి పర్యావరణహిత ముడిసరుకులను మాత్రమే ఉపయోగిస్తున్నారు. అలాగే, విగ్రహానికి రంగులద్దడానికి నీటిలో కరిగిపోయే ప్రత్యేక పెయింట్‌ను వాడుతున్నారు. దీనివల్ల నిమజ్జనం సమయంలో ఎలాంటి పర్యావరణ సమస్యలు తలెత్తవు.విగ్రహం తయారీ కోసం దాదాపు 200 మంది కళాకారుల బృందం నిరంతరం శ్రమిస్తోంది. ఇందులో చెన్నై నుంచి వచ్చిన 40 మంది శిల్పులు, ఒడిశా నుంచి వచ్చిన మట్టి కళాకారులు, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వెల్డింగ్ బృందం, ఆదిలాబాద్‌కు చెందిన కళాకారులు ఉన్నారు. ఒడిశాకు చెందిన మట్టి కళాకారుడు జోగారావు మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా ఖైరతాబాద్ గణపతి విగ్రహం తయారీలో తాను భాగస్వామిగా ఉన్నానని చెప్పారు.1954లో అప్పటి కార్పొరేటర్ దివంగత శంకరయ్య చేత మొదలైన ఈ ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది భక్తులను ఆకర్షిస్తాయి. ఈసారి కూడా శాంతి, సామరస్యం, భక్తిని పెంపొందించేలా ఉత్సవాలు నిర్వహించడానికి కమిటీ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.

## బండ్లగూడాలో వ్యభిచార ముఠా అరెస్ట్

**రంగారెరడ్డి :** బండ్లగూడా పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వ్యభిచార ముఠాను పోలీసులు బస్టు చేశారు. హాజీరా బేగం (41), షహ్నాజ్ ఫాతిమా (32), ఆటో డ్రైవర్ మొహమ్మద్ సమీర్ (23). ఇంకా రుపా అనే బంగ్లాదేశ్ మహిళను అదుపులోకి తీసుకున్నారు. సర్వార్ అనే వ్యక్తి పరారీలో ఉన్నారు. బంగ్లాదేశ్కు చెందిన యువతిని పొరుగు మహిళ రుపా మాయమాటలకు లోనుచేసి అక్రమంగా ఇండియాకు తీసుకువచ్చి, హైదరాబాదులో వ్యభిచారానికి బలవంతం చేశారు.

# బిజినెస్

# చిన్న పరిశ్రమలకు శరాఘాతం

## మధ్యతరగతికి శాపంగా మారిన ఏఐ



ఏఐ వల్ల లాభాలు ఎన్నో కానీ ఉద్యోగాలకు మాత్రం ఏఐ ఎసరు పెడుతున్న సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలలో ఇప్పటికే భారీగా ఉద్యోగాలు కోతకు గురయ్యాయి. టీసీఎస్, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్ ఇలా పేరు మోసిన కంపెనీల్లో ఇటీవల భారీగా లే ఆఫ్స్ జరిగాయి. కొన్ని కంపెనీలలో ఒకేసారి 12వేల నుండి 15వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇక ఏఐతో మరింత ప్రమాదం పొంచి ఉందని గూగుల్ మాజీ ఉద్యోగి మో గౌదత్ వెల్లడించారు. ఓ పాడ్ కాస్ట్ లో ఆయన మాట్లా డుతూ... 2027 వరకు పరిస్థితులు చాలా మారిపోతాయన్నారు. ఏఐ గణనీయమైన మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ముఖ్యంగా మధ్యతరగతి పతనానికి ఏఐ దారి తీస్తుందని నమ్ముతున్నా అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టాప్ 1శాతంలో లేకపోతే మీరు రైతు అవుతారు, మధ్యతరగతి అనేదే ఉండదు అని చెప్పారు. 2027 నాటికి ఉన్నత విద్యావంతులైన వ్యక్తులు కూడా నిరుద్యోగులుగా మారవచ్చని, దీనివల్ల ప్రస్తుత మధ్యతరగతిపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు. 2027 నాటికి ప్రస్తుతం 350 మందితో పనిచేసే స్టార్టప్ కంపెనీలు కేవలం ముగ్గురితో పనిచేస్తాయని చెప్పారు. గతంలో పారిశ్రామికీకరణ కారణంగా మాన్యువల్ స్థానంలో యంత్రాలు వచ్చాయని, ఇప్పుడు విద్యావంతులైన ఉద్యోగుల స్థానంలో ఏఐ ఆటోమేషన్ వస్తుందన్నారు.

## తగ్గనున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఈఎంఐలు




దేశీయ అతిపెద్ద ప్రైవేట్ రంగ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన కస్టమర్లకు భారీ ఊరట కల్పించింది. బ్యాంక్ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల ఆర్)ను తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది.సవరించిన రేట్లు ఆగస్టు 7 నుంచే అమల్లోకి వచ్చాయని వెల్లడించింది. బ్యాంకు నిర్ణయంతో వినియోగదారులు తీసుకునే గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ఈఎంఐల భారం తగ్గనుంది. ఎంపిక చేసిన రుణాల కాలవ్యవధులపై బ్యాంకు ఎంసీఎల్ఆర్‌ను 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. రిటైల్ రుణాలపై ప్రభావం చూపే ఏడాది కాలపరిమితి కలిగిన ఎంసీఎల్ఆర్ మాత్రం 30 బేసిస్ పాయింట్లు తగ్గించింది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, సవరించిన తర్వాత రుణాల రేట్లు 8.55 శాతం నుంచి 8.75 శాతం మధ్య ఉంది. ఇదివరకు 8.60 శాతం నుంచి 8.80 శాతం మధ్య ఉండేది. కొత్త రేట్లకు సంబంధించి.. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 8.55 శాతానికి, 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.60 శాతానికి, 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.70 శాతానికి, ఏడాది ఎంసీఎల్ఆర్ 9.05 శాతం నుంచి 8.75 శాతానికి తగ్గించింది. 2 ఏళ్ల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం స్థిరంగా ఉంచింది. మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 8.75 శాతానికి తగ్గించింది.

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఇ)లకు శరఘాతంగా మారాయి.యుఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్ఎంఇ ఎగుమతిదారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఒ) పేర్కొంది. "ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురుదెబ్బ. యుఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 30-35 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది.' ఎఫ్ఐఇఒ డైరెక్టర్ జనరల్ అజరు సహారు తెలిపారు. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. "ఎంఎస్ఎంఇలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారీఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ అధిక సుంకాలతో దేశీయ ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్‌లను వెతుక్కోవాల్సి ఉంటుంది." అని అజరు సహారు పేర్కొన్నారు. యుఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్‌ఎంఇలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. అధిక టారీఫ్‌లు టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు, లెదర్ రంగాల్లోని లక్షలాది మంది ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపనుందని ఆ పరిశ్రమ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. టెక్స్‌టైల్ తయారీలో 40 లక్షల మంది, దుస్తుల ఉత్పత్తిలో 1.11 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని అంచనా. ఈ సుంకాల వల్ల ఆర్డర్లు నిలిచిపోవడానికి తోడు టారీఫ్‌లు పెరగడం వల్ల ఎంఎస్ఎంఇలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొం టాయి. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 5.3 బిలియన్ డాలర్ల వస్త్రాలు, తోలు, పాదరక్షలకు సంబంధించి 1 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులు జరిగాయి. ఆయా రంగాల్లో యుఎస్ చర్యలతో భారత్‌లోని లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సుంకాలు తగ్గకపోతే భారీగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎఫ్ఐఇఒకు చెందిన ఓ ప్రతినిధి పేర్కొన్నారు. "అధిక సుంకాలు టెక్స్‌టైల్, దుస్తుల ఎగుమతి దారులకు భారీ ఎదురుదెబ్బ. అదే విధంగా వియత్నాం, బంగ్లాదేశ్‌లతో పోటీపడే సామర్థ్యాన్ని భారీగా బలహీన పర్చనుంది." అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సిఐటిఐ) ఛైర్మన్ రాకేష్ మెహ్రా పేర్కొన్నారు. దీనిపై తక్షణ ప్రభుత్వ జోక్యం అవసరమని అన్నారు.



## అమెరికాలో భారత పచ్చళ్ళ వ్యాపారం విలువ రూ. 20 వేల కోట్లు



భారతదేశం సుగంధ ద్రవ్యాలకు పుట్టినిల్లు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిదారుగా మాత్రమే కాకుండా, అతిపెద్ద ఎగుమతిదారుగా కూడా నిలుస్తోంది. భారతదేశం ప్రతియేటా సుమారు రూ. 20,000 కోట్ల విలువైన పచ్చళ్ళు, పాపడ్‌లు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ముఖ్యంగా కెనడా, యుకె, అమెరికాలో ఈ ఉత్పత్తులకు భారీగా డిమాండ్ ఉంది. 2023-24లో రూ. 36,958.80 కోట్ల విలువైన స్పైసెస్ ను ఎగుమతి చేయగా.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరునెలల్లోనే భారత్ రూ. 29,016 కోట్ల (ఖావి 3.36 బిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసి రికార్డ్ నెలకొల్పింది. 2027 నాటికి 10 బిలియన్ డాలర్ల ఎగుమతిని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. వీటిలో ఒక్క అమెరికానే రూ. 5,136 కోట్ల (ఖావి 594.82 మిలియన్) విలువైన స్పైసెస్ ను దిగుమతి చేసుకోగా.. రూ. 2,766 కోట్ల (ఖావి 320.36 మిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను యూకే దిగుమతి చేసుకుంది. అమెరికాలో వీటి డిమాండ్ ప్రతియేటా 10% పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా, కెనడా, యుకెలతో సహా అన్ని యూరప్ దేశాల్లో భారతీయ పచ్చళ్లకు, పాపడ్‌లకు డిమాండ్ ఎక్కువే. అక్కడి మార్టుల్లో ఇవి హాట్ కేకుల్లా అమ్ముడవుతాయి. చాలాసార్లు ఔట్ ఆఫ్ స్టాక్ బోర్డులు కూడా దర్శనం ఇస్తాయి. అయితే ఇందుకు గల ప్రధాన కారణం భారత్ నుంచి విదేశాలకు పెరుగుతున్న భారీ వలసలు అంటున్నారు నిపుణులు. అలాగే విదేశీయుల్లో భారతీయ రుచుల పట్ల ఆసక్తి, ఆరోగ్యకరమైన సేంద్రీయ ఆహార ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న ఆదరణ కూడా కారణమే అంటున్నారు. ఉదాహరణకు కెనడాలో భారతీయ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలో మామిడి, నిమ్మ వంటి పచ్చళ్ళు, భారత్ నుంచి ఎగుమతయ్యే బియ్యం, పాపడ్‌లకు గిరాకీ ఎక్కువగా ఉంది. అలాగే యుకెలో కూడా పచ్చళ్ళు, పాపడ్‌లు బ్రిటిష్-ఇండియన్ వంటకాలలో ప్రధాన భాగంగా మారాయి. భారత్ తన నిర్దిష్ట లక్ష్యాన్ని చేరాలంటే ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లు, అంతర్జాతీయ ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఎగుమతులు ఉండటం, మార్కెట్ అడ్డంకులను అధిగమించాల్సిన అవసరం ఇంకా ఉన్నట్టు తెలుస్తోంది.

# స్పోర్ట్స్

# చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్..

# ప్రపంచంలోనే తొలి జట్టుగా రికార్డు



జింబాబ్వే పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ క్రికెట్ జట్టు పసికూనకు చుక్కలు చూపిస్తోంది. తొలి టెస్టులో ఆతిథ్య జింబాబ్వేను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసిన కివీస్ టీమ్.. రెండో టెస్టులోనూ అదరగొడుతోంది. శుక్రవారం నాటి రెండో రోజు ఆట ముగిసే సరికి ఏకంగా 476 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

**125 పరుగులకే ఆలౌట్**

కాగా బులవాయో వేదికగా గురువారం మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జింబాబ్వే తొలుత బ్యాటింగ్ చేసింది. కివీస్ బౌలర్లు ఆకాశమే హద్దుగా విజృంభించడంతో 125 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ బ్రెండన్ టేలర్ (44), వికెట్ కీపర్ బ్యాటర్ టఫాజ్వ త్సింగా (33 నాటౌట్) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. మిగిలిన వారిలో నిక్ వెల్చ్ (11), సీన్ విలియమ్స్ (11) మాత్రమే పది పరుగుల స్కోరు దాటాడు. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ ఐదు వికెట్లతో చెలరేగగా.. జకారీ ఫౌల్క్స్ నాలుగు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మాథ్యూ ఫిషర్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం తమ తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన న్యూజిలాండ్ భారీ స్కోరు దిశగా పయనిస్తోంది.

**కాన్వే, రచిన్, నికోల్స్ భారీ శతకాలు**

ఓపెనర్లలో డెవాన్ కాన్వే (245 బంతుల్లో 153) శతక్కొట్టగా.. విల్ యంగ్ (%ఔఅశ్రీశ్రీ ¯శీబఅస్త్ర%) హాఫ్ సెంచరీ (74)తో రాణించాడు. నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన బౌలర్ జేకబ్ డఫీ మాత్రం 36 పరుగులే చేయగలిగాడు. అయితే, హెన్రీ నికోల్స్, రచిన్ రవీంద్ర కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. రచిన్ కేవలం 139 బంతుల్లోనే 165 పరుగులతో అజేయంగా ఉండగా.. నికోల్స్ 245 బంతుల్లో 150 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఫలితంగా రెండో రోజు ఆట పూర్తయ్యేసరికి 130 ఓవర్లలో న్యూజిలాండ్ కేవలం? మూడు వికెట్ల నష్టానికి 601 పరుగుల భారీ స్కోరు సాధించింది. జింబాబ్వే కంటే తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

**ప్రపంచంలోనే తొలి జట్టుగా**


కాన్వే, నికోల్స్, రచిన్‌ల భారీ సెంచరీల కారణంగానే ఇది సాధ్యమైంది. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర లిఖించింది. విదేశీ గడ్డ మీద ఓ టెస్టు మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో ముగ్గురు ఆటగాళ్లు 150కి పైగా వ్యక్తిగత స్కోర్లు సాధించడం ఇదే తొలిసారి. తద్వారా ప్రపంచంలో ఈ ఘనత సాధించిన మొదటి జట్టుగా కివీస్ అవతరించింది. ఇక ఓవరాల్‌గా ఈ జాబితాలో ఇంగ్లండ్ (1938లో ఓవల్ వేదికగా ఆస్ట్రేలియా మీద మూడు 150o స్కోర్లు), టీమిండియా (శ్రీలంక మీద కాన్పూర్‌లో మూడు 150o స్కోర్లు) న్యూజిలాండ్ కంటే ముందు వరుసలో ఉన్నాయి.

## ఆకాశ్‌దీప్‌ను నిషేధించాలి.. బెన్ డకెట్ కోచ్ డిమాండ్..!



భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. కానీ, చివరి టెస్ట్ వివాదం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. సిరీస్ 2-2 తేడాతో డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మధ్య చాలా విభేదాలు కనిపించాయి. అయితే, కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగిన ఐదవ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఇది టీమిండియా బౌలర్ ఆకాశ్ దీప్‌కు సంబంధించింది. అయితే, ఇందులో ఫాస్ట్ బౌలర్ తప్పేం లేకపోయినా ఇంగ్లిష్ ప్లేయర్ బెన్ డకెట్ కోచ్ ఆకాశ్ దీప్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో డకెట్‌ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో ఆకాశ్ దీప్ డకెట్ భుజంపై చేసి వేసి మాట్లాడడం కనిపించింది. ఈ సమయంలో ఆకాశ్ దీప్ నవ్వుతూ ఏదో చెప్పాడు. ఇద్దరూ మంచి స్నేహితుల్లా కనిపించారు. ఈ సిరీస్‌లో డకెట్‌ను ఆకాశ్‌దీప్ పలుసార్లు అవుట్ చేశాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో డకెట్ వద్దకు చేరుకోవడంతో కేఎల్ రాహుల్ ఆకాశ్ను దూరం తీసుకువెళ్లాడు. సిరీస్ ముగిసిపోయినా ఇందుకు సంబంధించి వివాదం కొనసాగుతున్నది. పలువురు క్రికెట్ పండితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆకాశ్‌దీప్ అలా చేసి ఉండకూడదని పేర్కొంటున్నారు. అయితే, బ్యాట్స్‌మెన్ అవుట్ అయినప్పుడు చాలా కోపంగా ఉంటారని పేర్కొంటున్నారు. ఆకాశ్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా డకెట్ వ్యక్తిగత కోచ్ జేమ్స్ నాట్ మాత్రం కొన్ని మ్యాచుల నుంచి నిషేధించాలని టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐసీసీని డిమాండ్ చేశారు. ఇదంతా సిరీస్‌లో భాగమైనా.. యువ ఆటగాళ్లు ఇలాంటి వాటి నుంచి ప్రేరణ పొందకుండా ఉండేందుకు ఆకాశ్‌దీప్‌పై నిషేధం విధించాలని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సిరీస్‌లో డకెట్ 51.33 సగటుతో 462 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 82.94గా ఉన్నది. డకెట్ చాలా ప్రశాంతమైన బ్యాట్స్‌మెన్ అని.. చాలాపోటీతత్వం అతనిలో ఉందని నాట్ తెలిపారు.

## టీ20 వరల్డ్‌కప్-2026లో ఆసీస్ ఓపెనర్లు వీరే



వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్-2026 టోర్నమెంట్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా తమ ఓపెనింగ్ జోడీని ఖరారు చేసింది. కెప్టెన్ మిచెల్ మార్ష్‌తో పాటు ట్రవిస్ హెడ్ వరల్డ్‌కప్ దాకా ఓపెనర్లుగానే కొనసాగుతారని స్పష్టం చేసింది. సీఏ తరపున కెప్టెన్ మిచెల్ మార్ష్ ఈ విషయాన్ని వెల్లడించాడు.

గొప్ప అనుబంధం

"నేను, హెడీ (ట్రవిస్ హెడ్) సుదీర్ఘకాలం పాటు ఓపెనర్లుగానే ఉంటాము. మేమిద్దరం కలిసి ఎన్నో మ్యాచ్‌లు ఆడాము. మా మధ్య గొప్ప అనుబంధం ఉంది" అని మిచెల్ మార్ష్ తెలిపాడు. సౌతాఫ్రికాతో సొంతగడ్డపై పరిమిత ఓవర్ల సిరీస్‌కు ముందు మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు. కాగా వన్డేల్లో ఓపెనింగ్ జోడీగా ట్రవిస్ హెడ్- మిచెల్ మార్ష్‌కు మంచి రికార్డే ఉంది. ఐదు ఇన్నింగ్స్‌లో కలిపి 70.50 సగటుతో వీరిద్దరు కలిసి 282 పరుగులు రాబట్టారు. ఇక అన్ని ఫార్మాట్లలో కలిపి 504 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇదిలా ఉంటే.. 2021 టీ20 ప్రపంచకప్ టోర్నీలో మార్ష్ మూడో స్థానంలో బరిలోకి దిగి అదరగొట్టాడు. న్యూజిలాండ్‌తో ఫైనల్లో 50 బంతుల్లో 77 పరుగులతో అజేయంగా నిలిచి.. జట్టును విజేతగా నిలిపాడు. తద్వారా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఆ తర్వాత.. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ నేపథ్యంలో మార్ష్ ఓపెనర్‌గా ప్రమోట్ అయ్యాడు. అయితే, ఇటీవల వెస్టిండీస్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో బ్యాటర్ (81 పరుగులు)గా విఫలమైనా కెప్టెన్‌గా మాత్రం రాణించాడు. మార్ష్ సారథ్యంలో ఆసీస్ 5-0తో వెస్టిండీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. కాగా గతేడాది వార్నర్ రిటైర్ అయిన తర్వాత.. మ్యాట్ షార్ట్,గ్లెన్ మాక్స్‌వెల్, జేక్ ఫ్రేజర్-మెగర్క్.. ఇలా చాలా మందిని ఓపెనర్లుగా ట్రై చేసింది ఆస్ట్రేలియా. అయితే, చివరకు మార్ష్- హెడ్ జోడీని ఫైనల్ చేసింది.

ప్రమాదకరంగా ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్


ఆతిథ్యం ఇవ్వనున్న టీ20 ప్రపంచకప్-2026 టోర్నీకి మార్ష్- హెడ్ ఆసీస్ ఓపెనర్లుగా ఖరారు కాగా.. డేంజరస్ బ్యాటర్లతో జట్టు మొత్తం పటిష్టంగానే కనిపిస్తోంది. ఇటీవల వెస్టిండీస్ పర్యటనలో 37 బంతుల్లోనే శతకం బాదిన టిమ్ డేవిడ్.. ఆస్ట్రేలియా తరపున అంతర్జాతీయ టీ20లలో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. మరోవైపు.. 23 ఏళ్ల మిచెల్ ఓవెన్ అరంగేట్రంలోనే 26 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. వీరితో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ కామెరాన్ గ్రీన్ ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. ఇక గ్లెన్ మాక్స్‌వెల్, జోష్ ఇంగ్లిస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏదేమైనా ఈసారి ఆసీస్ ప్రపంచకప్ టోర్నీలో ప్రత్యర్థులకు గట్టిపోటీనివ్వడం ఖాయం అనిపిస్తోంది.




# 50' క్రాస్ చేసిన మహేశ్.. భార్య క్యూట్ విషెస్

తెలుగు హీరో మహేశ్ బాబు.. 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ సెలబ్రిటీలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. మరోవైపు మహేశ్ భార్య నమ్రత కూడా క్యూట్ అండ్ లవ్లీ విషెస్ చెప్పింది. తనకు బలం, సర్వస్వం నువ్వే అని చెబుతూ ఫ్యామిలీ ఫొటోని పంచుకుంది. ఈ పోస్ట్‌కి మహేశ్ ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. దాదాపు 25 ఏళ్లుగా సినిమాలు చేస్తున్న మహేశ్ బాబు.. తన నటనతో పాటు వ్యక్తిగతంగానూ ఎంతోమంది అభిమానుల్ని సంపాదించుకున్నారు. ఈ క్రమంలో చాలామంది పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. అలానే థియేటర్లలో రీ రిలీజ్ అయిన 'అతడు' చూసి ఎంజాయ్ చేస్తున్నారు. మిగతా వాళ్లు విషెస్ చెప్పడం సంగతి చెప్పడం కంటే మహేశ్‌కి భార్య నమ్రత తన విషెస్ చెప్పడం ప్రత్యేకంగా నిలిచింది. 'నా జీవితాన్ని ఓ అందమైన కలలా మార్చిన మనిషికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నా లవ్, నా బలం, నా సర్వస్వం. ఎప్పటికీ నిన్నే ప్రేమిస్తుంటా మహేశ్' అని నమ్రత తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరోవైపు మహేశ్ పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి మూవీ నుంచి చిన్న అప్‌డేట్ కూడా వచ్చింది. నవంబర్‌లోనే సినిమా నుంచి కీలక అప్‌డేట్ ఇస్తామని, అప్పటివరకు వెయిటింగ్ తప్పదు అని ఓ పోస్టర్ రిలీజ్ చేశారు

# సెట్‌లో కోచ్ సూచనలతోనే.. సన్నిహిత సన్నివేశాల షూట్‌పై తమన్నా కామెంట్స్ వైరల్



తెలుగు సినిమా ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఉత్తరాది భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా బాటియా. రెండు దశాబ్ధాల కెరీర్‌లో తను ఏ సినిమాకు సైన్ చేసినా నో కిస్ నిబంధన ఉండటం చాలా మందికి తెలియని విషయం తెలిసిందే. సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఏ సినిమాలో కోసం లిప్ లాక్ సీన్లలో నటించలేదు. లస్ట్ స్టోరీస్ సినిమాతో ఆ రూల్‌ను పక్కన పెట్టేసింది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ బోల్డ్ సన్నివేశాల్లో కనిపిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. అయితే సన్నిహిత సన్నివేశాల్లో నటించే విషయంపై తొలిసారి తన స్పందనను తెలియజేసింది మిల్కీ బ్యూటీ. ఓ నటిగా బలమైన కంటెంట్ ఉన్న సినిమాల్లో తప్పనిసరి అయిన బోల్డ్ సీన్లు, సన్నిహిత సన్నివేశాల్లో నటించే అంశంలో తనకు తాను పరిమితులు విధించుకున్నట్టు చెప్పింది తమన్నా. బోల్డ్ సన్నివేశాలు పూర్తిగా ఫేక్. ప్రతీ సన్నిహిత సన్నివేశాన్ని సెట్‌లో కోచ్ పర్యవేక్షణలో చిత్రీకరణ చేస్తారు. అలాంటి సీన్లలో నటించేటప్పుడు మేల్ కోస్టార్లకు కొన్ని ప్రాంతాల్లో టచ్ చేయొద్దని కోచ్ ప్రత్యేక సూచనలు ఇస్తారని చెప్పుకొచ్చింది. అంతేకాదు అలాంటి సన్నివేశాలు సెట్‌లో అందరూ ఉండగానే సరైన సూచనలతో చాలా జాగ్రత్తగా షూట్ చేస్తారు. ప్రతీ కదలికను డ్యాన్స్ స్టెప్పులను కొరియోగ్రఫీ చేసినట్టుగా షూట్ చేస్తారంటూ చెప్పుకొచ్చింది. తమన్నా చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది ఓదెల 2 సినిమాతో ప్రేక్షకులను పలుకరించిన ఈ భామ ప్రస్తుతం 4 హిందీ సినిమాలను లైన్‌లో పెట్టింది.




# సినిమాల్లోకి వడ్డే నవీన్ రీ ఎంట్రీ.. 'త్రిమూర్తులు' ఫస్ట్ లుక్ విడుదల

ప్రముఖ తెలుగు నటుడు వడ్డే నవీన్ చాలా రోజుల తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'టాన్స్‌ఫర్ త్రిమూర్తులు' ఈ సినిమాకు కమల్ తేజ నార్ల దర్శకత్వం వహిస్తుండగా వడ్డే క్రియేషన్స్ బ్యానర్‌పై వడ్డే నవీనే ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వడ్డే నవీన్‌తో పాటు వరలక్ష్మి శరత్ కుమార్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నేడు రాఖీ పండుగ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ చిత్రంలో వడ్డే నవీన్ కానిస్టేబుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం.

# 10 క్లాస్ ఫెయిల్ .. కట్ చేస్తే ఇండస్ట్రీలో తోప్.. రూ.200కోట్లకు మహారాణి ఈ భామ



చాలా మంది ముద్దుగుమ్మలు చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చి సక్సెస్ అయ్యారు. అలాగే కొంతమంది ముద్దగుమ్మలు పెద్దగా చదువుకోకపోయినా సెలబ్రేటీలుగా మారి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలంటి వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ ముద్దుగుమ్మ 10%ష్ట్ర% క్లాస్ కూడా పాస్ కాలేదు.. కానీ రెమ్యునరేషన్ మాత్రం రూ.25 కోట్లు.. ఆస్తులు రూ.200 కోట్ల పైనే..ఇంతకూ ఆ వయ్యారి భామ ఎవరో తెలుసా..? ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి రాణించింది ఆ వయ్యారి. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు, వెంకటేష్, బాలకృష్ణ లాంటి లెజెండ్ యాక్టర్స్ సరసన నటించి మెప్పించింది ఆమె. కానీ ఆమె టాలీవుడ్ భామ కాదు. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న ఆ అమ్మడు.. తెలుగులో రెండే రెండు సినిమాలు చేసింది. ఆమె మరెవరో కాదు కత్రినా కైఫ్. ఈ భామ తెలుగులో వెంకటేష్ తో మల్లీశ్వరి సినిమా చేసింది. అలాగే బాలయ్యబాబుతో అల్లరి పిడుగు సినిమా చేసింది. బాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా దూసుకుపోతుంది ఈ అమ్మడు. కత్రినా కైఫ్ పదవతరగతి కూడా పాస్ కాలేదు.. కానీ ఈ బ్యూటీ ఒకొక్క సినిమాకు రూ.25 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. బాలీవుడ్ లో స్టార్ హీరోలందరి సరసన నటించింది. అలాగే ఈ అమ్మడి ఆస్తి దాదాపు రూ. 200కోట్లకు పైనే.. ఈ చిన్నది బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ ను పెళ్లాడింది. పెళ్లి తర్వాత ఈ చిన్నది సినిమాల స్పీడ్ తగ్గించింది. కత్రినా కైఫ్ ప్రస్తుతం ఎలాంటి చిత్రాల్లోనూ నటించడం లేదు. చివరిసారిగా ఆమె విజయ్ సేతుపతి సరసన 'మెర్రీ క్రిస్మస్' చిత్రంలో కనిపించింది. గతేడాది ఈ మూవీ రిలీజైంది. ప్రస్తుతం కత్రినా సినిమాల స్పీడ్ తగ్గించింది. అడపాదడపా సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,